# సూర్య

17వ

కాకినాడ జిల్లా | తూర్పుగోదావరి జిల్లా
కోనసీమ జిల్లా | అల్లూరి సీతారామరాజు జిల్లా

శనివారం,23 డిశంబర్ 2023




## జాతీయస్థాయి బెస్ట్ ఫిజిక్ పోటీలకు ఎంపికైన ఆదిత్య డిగ్రీ కళాశాల విద్యార్థి

**కాకినాడ, మేజర్‌న్యూస్ :** ఆదిత్య డిగ్రీ కళాశాలలో బిఎస్సీ తృతీయ సంవత్సరం చదువుతున్న పివిజయ చాముండేశ్వర్ జాతీయస్థాయి బెస్ట్ ఫిజిక్ పోటీలకు ఎంపికైనట్లు ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి ఈ వి ఎల్ నాయుడు తెలిపారు. ఇటీవల ఆదికవి నన్నయ యూనివర్సిటీ ఆధ్వర్యంలో అంతర కళాశాలల బెస్ట్ ఫిజిక్ పోటీలు ఎస్‌సిఐఎం ప్రభుత్వ కళాశాల తణుకులో జరిగాయి. ఈ పోటీలలో 60 కిలోల విభాగంలో ఆదిత్య డిగ్రీ కళాశాల విద్యార్థి పి విజయ చాముండేశ్వర్ ప్రథమ స్థానంలో నిలిచి బంగారు పతకాన్ని కైవసం చేసుకున్నాడు. ఫిబ్రవరి 2నుండి 4వ తేదీ వరకు కేరళ రాష్ట్రంలో గల కాలికట్ యూనివర్సిటీలో జరగనున్న జాతీయస్థాయి పోటీలకు ఎంపిక అయ్యాడని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ నాయుడు మాట్లాడుతూ ఆదిత్య డిగ్రీ కళాశాలలో చదువుతోపాటు క్రీడలకు ప్రాధాన్యత ఇస్తామని జాతీయస్థాయి పోటీలలో విజయ్ చాముండేశ్వర్ విజయం సాధించి యూనివర్సిటీకి, కళాశాలకు పేరు తేవాలని అన్నారు. జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన విజయ చాముండేశ్వర్ ను ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, డిగ్రీ కళాశాలల సెక్రటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణా రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ సత్యనారాయణ, ఇన్చార్జి మూర్తి, పి.డి ఉదయ్ , తదితర అధ్యాపకులు అభినందించారు.



# బేరం కుదిరింది









- కె.పి.డబ్ల్యూ. గోదాముల్లో టన్నుల కొద్దీ రా రైస్
- రామిరెడ్డి మిల్లు ముసుగులో సబ్సిడీ బియ్యం దందా
- కొందరు విజిలెన్స్ దొరలకు మాఫియా కప్పం
- చౌక బియ్యం కర్ణాటక, తమళనాడుకు తరలింపు
- ఇతర జిల్లాల నుంచి భారీగా సేకరణ
- వ్యూహాత్మకంగా కొనుగోలు, తరలింపులు
- కర్ణాటక, తమిళనాడులో సబ్సిడీ బియ్యానికి పెరిగిన డిమాండ్

పేదలకు అందాల్సిన రేషన్ బియ్యం ధర తక్కువగా ఉండడంతో... ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో బియ్యం దొంగల హవా కొనసాగుతోంది. దీనికి రాజమహేంద్రవరంలో ఉన్న క్రిందిస్థాయి విజిలెన్స్ అధికారులతోపాటు... కొందరు ప్రజాప్రతినిధుల సహకారం వల్ల రేషన్ బియ్యం అక్రమ రవాణాకు అడ్డు అదుపు లేకుండా పోయిందని విమర్శలు వస్తున్నాయి. ఈ వ్యవహారానికి సహకరించినందుకు కొందరు అధికారులకు నెలనెలా లక్షల్లో మామూళ్ళు నజరానా చెల్లిస్తున్నట్లు బహిరంగ విమర్శలు వస్తున్నాయి. ప్రతీరోజు వివిధ రైస్ మిల్లుల నుంచి వందకు పైగా లారీలు పోర్టుకు చేరుకుంటున్నాయి. ప్రత్యేకంగా టన్నుల కొద్దీ రా రైస్ మూటలు బొంబాయి కాటా ఎదురుగా గల కె.పి.డబ్ల్యూ. గోదాముల్లో వున్నట్లు సమాచారం. విసావరం రామిరెడ్డి అగ్రో ప్రొడక్ట్స్ నుంచి పదుల సంఖ్యలో రా రైస్ లారీలు పోర్టుకు నిత్యం వస్తున్నాయి. పచ్చి బియ్యాన్ని వందల టన్నులుగా పోగు చేసి విదేశాలకు తరలించేవారికి అమ్మడం గాని, అప్పటి పరిస్థితిని బట్టి కర్ణాటక, తమిళనాడుకు తరలిస్తూ రూ.కోట్లు అర్జిస్తున్నారు అక్రమార్కులు... ఉమ్మడి జిల్లాలో సబ్సిడీ బియ్యం దందా మూడు పువ్వులు, ఆరు కాయలుగా విరాజిల్లుతోందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. పక్క రాష్ట్రమైన కర్ణాటకలో రాష్ట్రప్రభుత్వం సబ్సిడీ బియ్యానికి బదులుగా నగదు బదిలీ కార్యక్రమం చేపట్టింది. దీంతో కర్ణాటకలో సబ్సిడీ బియ్యంకు డిమాండ్ అమాంతంగా పెరిగింది. ఇదే అవకాశంగా వ్యాపారులు సబ్సిడీ బియ్యం తరలింపునకు మరింత ఉత్సాహంతో సబ్సిడీ బియ్యం సేకరణ చేపట్టారు. సత్యం బాలాజీ రైస్ ఇండస్ట్రీస్ సంస్థ వందల టన్నుల రేషన్ బియ్యం కొనుగోలు చేస్తూ... కె.పి.డబ్ల్యూ. గోదాముల్లో వుంచిందని సమాచారం. ఇన్ని వందల టన్నుల రా రైస్ గోదాముల్లో వున్నా, పరిశీలించిన అధికారే లేకపోవడం గమనార్హం. రేషన్ దొంగలు బహిరంగంగానే బరితెగించారు.. కొందరు అధికారులతో బేరం కుదరడంతో రెచ్చిపోయి రవాణా చేస్తున్నారు. ఇటువంటివారిపై ఉమ్మడి గోదావరి జిల్లా సూర్య బ్యూరో అందించిన క్షేత్రస్థాయిలో పరిశీలనాత్మక కథనం...

- మిగతా 2 లో..

ఉమ్మడి గోదావరి జిల్లాల సూర్య బ్యూరో :

## తుఫాను బాధిత రైతులను ఆదుకోండి

– సిపిఎం రైతు సంఘాల డిమాండ్



**కూనవరం, మేజర్ న్యూస్ :** తుఫాన్ దాటికి దెబ్బతిన్న మండలం లోని రైతులను ఆదుకోవడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమయిందని సీపీఎం మండల కార్యదర్శి పాయం సీతారామయ్య అన్నారు. దెబ్బ తిన్న పంటలను ప్రదర్శనగా ఎం.ఆర్.ఓ కార్యాలయానికి వెళ్లి తహసీల్దార్ అనసూయకు మెమోరాండం అందజేశారు. దెబ్బతిన్న పంటల రైతులకు కొంతమేరకే సర్వే చేసారని పూర్తి సర్వే చేయలేదని ఆరోపించారు. మళ్ళీ'రీ 'సర్వే చేయాలని డిమాండ్ చేశారు. పోలవరం వల్ల ఇప్పటికే నష్టపోతున్న రైతులను ఆదుకోవాలని అన్నారు. పోలవరం పరిహారం తీసుకున్న భూములకు నష్టపరిహారం ఇవ్వనని ప్రభుత్వం చెప్పడం తగదని హితవు పలికారు. నష్టపరిహారం ఇచ్చిన భూములకు నష్టపరిహారం నష్టపరిహారం ఇవ్వకూడదని ప్రభుత్వం ఇచ్చిన జీ. ఓ ఎమన్నా ఉంటే తమకు చూపించాలని డిమాండ్ చేసారు.లేదా పోలవరం పరిహారం ఇప్పించి ఈ ప్రాంత వాసులను తరలించాలని అన్నారు. లక్షల్లో పెట్టుబడులు పెట్టిన రైతులు భారీగా నష్టపోయారని వారిని ఆదుకోవడం లో ప్రభుత్వం ఎందుకు మీన మేషాలు లెక్కిస్తుందని ఏద్దేవా చేసారు. తక్షణమే ప్రతి రైతు కి న్యాయం జరిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని లేకుంటే రైతులతో పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమం సీపీఎం పార్టీ జిల్లా నాయకులు మేకల నాగేశ్వరావు, వైస్ ఎంపీపీ కొమరం పెంటయ్య, ఎంపీటీసీలు అమ్మాజి, జయసుధ, సీనియర్ నాయకులు తలగాని నాగరాజు, ఆవుల మురళి, ఉపేంద్ర, కర్నాటి శ్రీనివాసరావు, బాబు బొర్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

## మతి భ్రమించి మాట్లాడటం మానుకోవాలి

–సి.ఐ.టి.యు, జిల్లా సహాయ కార్యదర్శి పూనెం సత్యనారాయణ



**వి.ఆర్.పురం, మేజర్ న్యూస్ :** మతిభ్రమించి మాట్లాడటం, అంగన్వాడీ సెంటర్ తాళాలు పలగ కొట్టి,పగలకో ట్టలేదని, అని మాట్లాడటం విడ్డ రంగా ఉందని, సి.ఐ.టి. యు జిల్లా సహాయ కార్యదర్శి పూనెం సత్య నారాయణ ఆరోపించారు. గురువారం 11 వ రోజు ఆందోళన కార్యక్రమాన్ని సి.ఐ.టి.యు.మండల సభ్యులు నాగమణి, చేతుల మీదుగా పూలమాలవేసి,సమ్మె(ఆందోళన) ప్రారంభించారు. తదుపరి రేఖపల్లి జంక్షన్ వద్ద మానవహారం నిర్వహించారు.ఈ సందర్భంగా వారిని ఉద్దేశించి ప్రసంగించారు. ఫుడ్ కమీషన్ సభ్యులు చేసిన వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆందోళనలు11 రోజులు కావస్తున్నా! కనీసం రాష్ట్ర ప్రభుత్వం స్పందించక పోవడం భాధకలిగిస్తోందని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు.రాష్ట్రంలో ఉన్న కార్మిక సంఘాలు ఏకమైతే మీ పరిస్థితి!ఏంటో ఒకసారి ఆలోచన చేయాలని ఆయన సూచించారు. ప్రాణాలుపన్నంగా పెట్టైనా పోరాడతామని ఆయన అన్నారు. సమస్యల పరిష్కారానికి ఎక్కడా తగ్గకుండా! ఆందోళనలుచేస్తూనే ఉంటామని, ఆయనహెచ్చరించారు. ఈ మానవ హారం ఆందోళనా కార్యక్రమంలో జిల్లా సభ్యురాలు సున్నం రంగమ్మ,మండల కార్యదర్శి రాజేశ్వరి, కార్యకర్తలు,ఆయాలు,భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## అంగన్వాడీల పోరాటానికి సీపీఎం మద్దతు




**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** సమస్యల పరిష్కారానికై 11 రోజులుగా అంగన్వాడీ లు చేస్తున్న న్యాయమైన పోరాటానికి సీపీఎం పార్టీ సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందని సీపీఎం పార్టీ ఏ ఎస్ ఆర్ రంపచోడవరం జిల్లా కార్యదర్శి బొప్పెన కిరణ్ పేర్కొన్నారు. రంపచోడవరం మండల రెవెన్యూ కార్యాలయం వద్ద సమ్మె చేస్తున్న అంగన్వాడీల శిబిరంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీల పట్ల చాలా దుర్మార్గంగా వ్యవహారిస్తుందని, వారి న్యాయమైన డిమాండ్లు పరిష్కారించకుండా నిర్లక్ష్యంగా వ్యహరి స్తుందని అన్నారు. నాడు నల్ల చట్టాలకు వ్యతిరేకంగా దేశంలో రైతులు కేంద్ర ప్రభుత్వానికి ఎదిరించి పెద్దఎత్తున పోరాడిన ఘనత అంగన్వాడీ కార్మికులు గుర్తు చేసుకోవాలని, విశాఖ స్టీల్ ప్లాంట్ కార్మికులు విశాఖ ఉక్కుని కాపాడుకోవటానికి ఇప్పటికీ అక్కడి కార్మికులు పోరాటం చేస్తున్నారని, దీనిని స్ఫూర్తిగా తీసుకొని ఎన్ని ఆటంకాలు వచ్చినా భయపడకుండా ప్రభుత్వ మొండివైఖరిని తిప్పి కొట్టేందుకు ధైర్యంగా ముందుకు వచ్చి పోరాటం చేయాలని ఆయన సూచించారు. ఈ పోరాటానికి సీపీఎం పార్టీ జిల్లా కమిటీ తరపున సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నామన్నారు. ముందుగా గ్రామంలో అంగన్వాడీలు నినాదాలతో నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ ఏఎస్ ఆర్ రంపచోడవరం జిల్లా అధ్యక్షులు మట్ల వాణిశ్రీ, అంగన్వాడీ యూనియన్ నాయకులు కె.రామలక్ష్మి, సింగారమ్మ, మంగయమ్మ, సత్యవేణి, రెండు మండలాల అంగన్వాడీ వర్కర్స్, హెల్పర్స్ పాల్గొన్నారు.

## 45వ డివిజన్‌లో జనసేన 'ప్రజాచైతన్య పోరాటం' యాత్ర



**కాకినాడ, మేజర్ న్యూస్ :** జనసేన పార్టీ రాష్ట్ర రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యులు మరియు కాకినాడ సిటీ ఇంచార్జ్ ముత్తా శశిధర్ సూచనలతో డివిజన్ నాయకులు రామిరెడ్డి నగేష్ మరియు గట్టిమి దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో 45 వ డివిజన్ మధ్య రామాలయం, కొండయ్య పాలెం ప్రాంతం దగ్గర ప్రజా చైతన్య పోరాటం యాత్ర జరిగినది.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ శ్రేణులు ప్రజలను కలిసి ఈ వై.సి.పి. ప్రభుత్వ వైఫల్యాలను వివరించి చైతన్య పరచారు. ఒకనాడు ఆంధ్రప్రదేశ్ అంటే అన్నపూర్ణ అని, రాజకీయ చైతన్యం కలిగిన నేల అని పేరుపొందిందనీ, మరి నేడు రాజధాని లేని రాష్ట్రంగా నవ్వులపాలు అవుతోందన్నారు. గొప్ప గొప్ప మేధావులుగా కొనియాడబడే నీలం సంజీవ రెడ్డి, పి.వి. నరసిమ్హారావు లాంటి వాళ్ళను దేశానికి అందిస్తే నేడు అవినీతి కేసులతో కుబేరులు ప్రభుత్వాన్ని ఏర్పరచి పాలిస్తున్నారన్నారు. ఆనాడు పెద్దలు చెప్పినట్టు మేధావులు మౌనం వహిస్తే అవినీతిపరులు నేరస్తులు పాలకులు అవుతారన్నది నేడు నిజమైందని విమర్శించారు. నేడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చూస్తే గోతులతో రోడ్లు, నిరసనలతో ప్రభుత్వ కార్యాలయాలు, అసంతృప్తితో ప్రభుత్వ ఉద్యోగులు దారిద్ర్యంతో పేదలు తప్ప అభివృద్ధి మచ్చుక్కి కనపడట్లేదనీ, ఒక్క వై.సి.పి. నాయకులు, ఈ ముఖ్యమంత్రి ఆస్తులు మాత్రం విశేషంగా కొండల్లా పెరిగాయని విమర్శించారు. ఈ అసమర్ధ ప్రభుత్వాన్ని తరిమికొట్టాలని ప్రజా చైతన్య పోరాటం చేస్తున్నామని వివరించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు అడబాల సత్యనారాయణ, చీకట్ల శ్రీనివాస్, హైమావతి, బండి సుజాత, చోడిపల్లి సత్యవతి, బోడపాటి మరియ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల సంక్షేమాన్ని గాలికి వదిలేసిన జగన్ - వాసిరెడ్డి శివ



**కాకినాడ, మేజర్ న్యూస్ :** జగన్మోహన్ రెడ్డి చేస్తున్న మోసాల సంఖ్య రోజురోజుకి పెరుగుతూనే ఉందని ప్రతి సంక్షేమ పథకంలో తను, తన ఆదాయం పెంచుకునే మార్గాలు వెతుక్కుంటున్నాడని, రాష్ట్ర ప్రజల సంక్షేమాన్ని గాలికి వదిలేసాడని జనసేన పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి వాసిరెడ్డి శివ మండిపడ్డారు. కాకినాడ సిటీ నియోజకవర్గం ఇంచార్జ్ ముత్తా శశిధర్ ఆదేశాల మేరకు 'నాదెండ్ల మనోహర్ గారి మాట కాకినాడలో అందరి నోట' కార్యక్రమం తిలక్ స్ట్రీట్ వద్ద పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి వాసిరెడ్డి శివ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్‌మోహన్ రెడ్డి చేస్తున్న మోసాలు ప్రజలకు తెలియపరిచి ఈ రాష్ట్రాన్ని వైసిపి విముక్త ఆంధ్రప్రదేశ్‌గా చేయడం కోసం కాకినాడ నగరంలో అన్ని కూడలుల వద్ద ఈ కార్యక్రమాన్ని చేస్తున్నామని, జగన్మోహన్ రెడ్డి చేస్తున్న మోసాల సంఖ్య రోజురోజుకి పెరుగుతూనే ఉందని ప్రతి సంక్షేమ పథకంలో తను, తన ఆదాయం పెంచుకునే మార్గాలు వెతుక్కుంటున్నాడని, రాష్ట్ర ప్రజల సంక్షేమాన్ని గాలికి వదిలేసాడని ఆయన విమర్శించారు. రాష్ట్రం ఒకపక్క అప్పులు ఊబిలో కూలిపోయి నష్టాల పాలైతే ఆయన మాత్రం హ్యాపీగా తాడేపల్లి ప్యాలెస్ లో కూర్చుని ఎంజాయ్ చేస్తున్నారని ఆయన విమర్శించారు, ఎమ్మెల్యేలు అందరూ జగన్మోహన్ రెడ్డి మొహం చూసి గెలిచారని గతంలో చెప్పిన ఆయన ఇప్పుడు ఎమ్మెల్యేలను ఎందుకు మారుస్తున్నాడని ప్రశ్నించారు. జగన్‌మోహన్ రెడ్డి పాలన నుంచి ఈ రాష్ట్ర ప్రజలను బయటకు పడేయగల సత్తా ఒక పవన్ కళ్యాణ్‌కి ఉందని, వచ్చే ఎన్నికల్లో వైసీపీని తన్ని తరిమేస్తారని ప్రజలు ఆ అవకాశం కోసం వెయిట్ చేస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు ఆకుల శీను, వాసిరెడ్డి సతీష్, సాయి యాదవ్, అజయ్ యాదవ్, ముత్యాల దుర్గాప్రసాద్, శివాజీ యాదవ్, చీకట్ల వాసు, యశ్వంత్, పెద్దిరెడ్డి ఉదయభాస్కర్,వరిపల్లిరాము, వరద దొరబాబు, సతీష్, హైమావతి, మరియ, సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

## చింతూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా 136వ గణిత దినోత్సవ వేడుకలు



**చింతూరు, మేజర్ న్యూస్ :** స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గణిత శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో 136వ జాతీయ గణిత దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపల్ డా. కె.రత్న మాణిక్యం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గణిత శాస్త్ర పితామహుడు శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమ నిర్దేశించి కళాశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ ఆయన కనుగొన్న బీజగణితం, రేఖాగణితం, త్రికోణమితి గురించి మాట్లాడారు. నేటి విద్యార్థులు వారి భవిష్యత్తులో రామానుజన్‌ను ఆదర్శంగా తీసుకుని నడుచుకోవాలన్నారు. కళాశాల వైస్ ప్రిన్సిపల్ మల్లిశేఖర్ మాట్లాడుతూ నిజ జీవితంలో గణితం ప్రాముఖ్యత గురించి వివరించారు. గణిత శాస్త్ర విభాగాధిపతి కె. శ్రీలక్ష్మి మాట్లాడుతూ శ్రీనివాస రామానుజన్ జీవిత చరిత్ర, ఆయన గణితశాస్త్రానికి చేసిన సేవలను కొనియాడారు. రామానుజన్ శాస్త్రీయమైన శిక్షణ లేకపోయినా గణిత విశ్లేషణ, సంఖ్యాశాస్త్రం, అనంత శ్రేణులు,అవిరామ భిన్నాలు మొదలగువాటికి చేసిన కృషిని కొనియాడారు. అనంతరం వ్యాసరచన పోటీలో పాల్గొన్న విద్యార్థులకు ప్రశంసాపత్రం పత్రం బహుమతి ప్రధానం జరిగింది. ఈ కార్యక్రమంలో సి.హెచ్.ఆర్.నాగేశ్వరావు, డా. పద్మ, జి.హారతి, కె.శకుంతల, కె.శైలజ, సి.హెచ్.రాజబాబు, ఆర్.మౌనిక, పి.ఏడుకొండలు, జి.సాయికుమార్, విద్యార్థినీవిద్యార్థులు పాల్గొన్నారు.

## పి.గన్నవరంలో అంగన్వాడీ ఉద్యోగుల రాస్తారోకో



**పి.గన్నవరం, మేజర్ న్యూస్ :** పి. గన్నవరం మూడు రోడ్ల కూడలిలో అంగన్‌వాడీ ఉద్యోగులు వారి యొక్క న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం నెరవేర్చాలని రాస్తారోకో నిర్వహించారు. ఈ నేపథ్యంలో రోడ్డుపై బైఠాయించి నిరసన చేపడుతున్న అంగన్‌వాడీలను నిరసన విరమించాలని సూచిస్తూ ఎస్ఐ హరికోటి శాస్త్రి అడ్డుకున్నారు. దీంతో పోలీసులకు అంగన్‌వాడీ ఉద్యోగులకు మధ్య స్వల్ప వాగ్వాదం నెలకొంది. ఆ తరువాత వారు మూడు రోడ్ల కూడలిలో చేపట్టిన నిరసనను విరమించారు.

## కార్యదర్శులతో సమీక్ష సమావేశం

**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** మండల పరిషత్ కార్యాలయంలో పంచాయితీ కార్యదర్శులతో డిజిటల్ అసిస్టెంట్ లు వెల్ఫేర్ అసిస్టెంట్‌లతో ఎంపిడిఓ నాతి బుజ్జి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆడుదాం- ఆంధ్ర పేరుతో నిర్వహిస్తొన్న మొట్టమొదటి రాష్ట్ర క్రీడా కార్యక్రమమని, ఈ నెల 26వ తేదీ నుండి అన్ని సచివాలయములలో ఈ కార్యక్రమము జరుగునని, ఇందులో టీములు ఫాం చేయని సచివాలయములు వెంటనే టీములు ఫాం చేయాలని ఆదేశించారు. గేమ్స్ కు సంబంధించిన షెడ్యూలు వెంటనే నమోదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పిఓపిఆర్డి డి.శ్రీనివాసరావు, పి.ఇ.టి. ఎన్.రవి, పరిపాలనాధికారి టి.వి.సురేంద్ర రెడ్డి, కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్ లు, వెల్ఫేర్ అసిస్టెంట్ లు పాల్గొన్నారు.



# 27 నుండి పారిశుద్ధ్య పనులు నిలిపివేత

- ప్రజలు సహకరించండి
- ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ సంఘం పిలుపు
- క్రమబద్ధీకరణకై సమ్మె బాట పట్టనున్న ఆప్కాస్ కార్మికులు

**కాకినాడ,మేజర్‌న్యూస్ :** ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అనుబంధ సంఘం స్వతంత్ర సంఘాల ఆధ్వర్యంలో ఈనెల 27వ తేదీ నుండి మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులు ఆప్కాస్, ఇంజనీరింగ్,ఉప్పర్ టిప్పర్ డ్రైవర్స్, పార్క్ మజ్దూర్, స్ట్రీట్ లైట్ తదితర రంగాల కార్మికులు సమస్యలు పరిష్కరించాలని ఈ నెల 27వ తేదీ నుండి రాష్ట్ర వ్యాప్తంగా సమ్మె జరగనుంది. ఈ సమ్మె పిలుపులో భాగంగా కాకినాడలో నగరపాలక సంస్థ మున్సిపల్ కార్పొరేషన్‌లో ఉన్న 14 సర్కిల్లో ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అనుబంధ సంఘం ఆధ్వర్యంలో పర్యటించడం జరుగుతుంది. అందులో భాగంగా శుక్రవారం ఉదయం ఆరు సర్కిల్లో కార్మికుల సమస్యలను ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్, ఏపీ మున్సిపల్ వర్కర్స్ ఏఐటీయూసీ అనుబంధ సంఘం కాకినాడ నగర కమిటీ ప్రధాన కార్యదర్శి తుపాకుల లక్ష్మీనారాయణ లు అడిగి తెలుసుకున్నారు. వారు



ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈనెల 27వ తేదీ నుండి మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులు పనులునిలుపుదల చేస్తున్నామని, దయచేసి ప్రజలు కార్మికులకు సహకరించాలని, ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అనుబంధ సంఘంగా పిలుపునిచ్చారు. జగన్‌మోహన్‌రెడ్డి ఆనాడు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మా మున్సిపల్ కార్మికుల గోడు ఆలకించి నేను ఉన్నాను, నేను విన్నాను అని చెప్పడం జరిగిందని, ఇప్పటికైనా మీ పదవీకాలం పూర్తయ్యేసరికి మీరిచ్చిన మాటకు కట్టుబడండి అని, రాష్ట్ర ప్రభుత్వం రోజురోజుకు పెంచుతున్న నిత్యవసర అధిక ధరలకు అనుగుణంగా కనీస వేతనాలు 26 వేల రూపాయలు అమలు చేయాలని, కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులందరికీ ఆప్కాస్‌లో విలీనం చేశారే తప్ప వారి జీవితాల్లో ఏ విధమైన మార్పు రాలేదని, ఆప్కాస్‌లో విలీనం చేసిన కార్మికులందరినీ క్రమబద్ధీకరణకై సమ్మెకు సిద్ధమవుతున్నామని, పండగ జాతీయ సెలవులు అమలు చేయాలని, డిఎ, ఇంక్రిమెంట్లు, ప్రతినెల ఒకటో తారీకు లోపు జీతాలు మంజూరు చేయాలని, కాకినాడ స్పెషల్ సానిటేషన్ (కోవిడ్ వర్కర్స్), టాయిలెట్ వర్కర్స్ (మరుగుదొడ్లు) కార్మికులకు బకాయి జీతాలు తక్షణమే చెల్లించాలని, సర్కుల్లో పనిముట్లు కొరత తీర్చాలని, ఈనెల 27న జరిగే సమ్మె జయప్రదానికి కార్మిక సిద్ధం కావాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బంగారు దుర్గ, ముత్యాల సత్యనారాయణ, రాలిపూడి వెంకన్న బాబు, సింగపల్లి శ్రీనివాస్, తుపాకుల ఆరుద్ర తదితరులు పాల్గొన్నారు.

## హిందూ ధర్మ పరిరక్షణకు కృషి..

- భారీ బైక్ ర్యాలీ
- ఆర్ అండ్ ఆర్ కాలనీలో సమావేశం



**గోకవరం, మేజర్ న్యూస్ :** కంబాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఆర్ అండ్ ఆర్ కాలనీలో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో అధిక సంఖ్యలో కాలనీ వాసులు పాల్గొన్నారు. గత కొన్ని రోజులుగా ఆర్ అండ్ ఆర్ కాలనీవాసులు తమ దృష్టికి తీసుకువచ్చిన విషయం నన్ను కలవరపరిచిందని కంబాల శ్రీనివాసరావు మీడియా సమావేశంలో తెలిపారు. గత కొన్ని రోజులుగా డబ్బు చూపించి మతమార్పిడికి ప్రయత్నాలు జరుగుతున్నాయని కాలనీవాసులు కొంతమంది తెలియజేయడం జరిగిందని కంబాల శ్రీనివాసరావు చెప్పారు. దానిపై స్పందించిన శ్రీనివాసరావు శుక్రవారం ఆర్ అండ్ ఆర్ కాలనీలో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసి అందరికీ అవగాహన కల్పిస్తూ.. హిందూ ధర్మ రక్షణకు మనమంతా కృషి చేయాలని ఎప్పటికే ఎన్నో గ్రామాలలో ఆలయాలు అభివృద్ధి చేయడం జరిగిందని ఇంకా చేస్తూనే ఉంటానని మీడియాకు తెలిపారు.

## నేషనల్ కాపిటల్ టెర్రటరీ, మంత్రిత్వ శాఖకి సలహా దారునిగా గవర్నర్ అవార్డు..

- విన్నర్ ప్రో డా.శ్రీధర్



**గోకవరం, మేజర్ న్యూస్ :** ప్రో డా॥శ్రీధర్‌ని ఢిల్లీ రాష్ట్ర ప్రభుత్వం సలహా దారుల బృందంలో ఒక మెంబెర్‌గా నియమించారు. కొంత మంది. ప్రో డా శ్రీధర్, నార్త్ ఈస్ట్రన్ రాష్ట్రాల లోకల్ కల్చర్, బయో డైవర్సిటీ మీద 6 సంవత్సరాల పరిశోధన చేసి, దేశం లో అత్యంత ప్రతిష్ట కలిగిన డా బి అర్ అంబేద్కర్ అవార్డు ని, వెస్ట్ బెంగాల్ గవర్నర్ నుండి ఈ సంవత్సరం ఆగష్టు నెలలో అందుకున్నారు. మానవ హక్కుల విషయం పరిశోదనలు చేసి, ఎన్నో పరిశోధన పత్రాలు ఎన్నో పుస్తకాలు రచించారు. ఎన్నో అవార్డ్స్ తో గుర్తింపు పొందారు.. ఈ అవార్డ్స్ సెంట్రల్ మినిస్టర్స్ స్టేట్ మినిస్టర్స్, ఢిల్లీ స్పీకర్ చేతుల మీదుగా అందుకున్నారు. అందిన సమాచారం మేరకు, ప్రో డా శ్రీధర్ ని సలహాదారుల సభ్యుడి గా, ఒక మంత్రిత్వ ఢిల్లీ రాష్ట్ర ప్రభుత్వం నియమించిందని విశ్వాసనీయ సమాచారం. ఈ పోస్ట్ రెండు సంవత్సరాలు ఉంటుందని, సీనియర్ అవడంతో వైస్ చైర్మన్ చైర్మన్ కూడా కావచ్చని తెలిపారు. వైస్ చైర్మన్ చైర్మన్ హోదా మినిస్ట్రీ అఫ్ స్టేట్ కి కూడా సమానమని అన్నారు, ప్రో డా శ్రీధర్,ను మరిన్ని వివరాలు అడుగగా.. తాను ఢిల్లీ వెంటనే వెళ్లుతున్నానని, గవర్నర్ అవార్డు వచ్చిన తరువాత చాలా పోస్ట్స్ కి అప్లై చేసానని, ఢిల్లీ నుండి వచ్చిన తరువాత, వివరాలు వెల్లాడిస్తానని తెలియ చేసారు.

# బేరం కుదిరింది

**ఉమ్మడి గోదావరి జిల్లాల సూర్య బ్యూరో :** రేషన్ బియ్యం మాఫియా రెచ్చిపోతోంది.. పేదలకు అందాల్సిన చౌక బియ్యాన్ని పందికొక్కుల్లా బొక్కేస్తున్నారు సత్యం బాలాజీ సంస్థ...కార్డుదారుకు రేషన్ చేరకముందే దోపిడీ జరిగిపోతోంది. డీలర్లకు సరఫరా చేస్తున్న బియ్యం బస్తాల్లోనూ తూకం తగ్గుతోంది. రాష్ట్రంలో ఎక్కడ రేషన్ బియ్యం పట్టుబడినా.... మూలాలు మాత్రం కేరాఫ్ కాకినాడలోనే వెలుగు చూస్తున్నాయి. పోర్టు గోదాముల నుంచి టన్నుల కొద్దీబియ్యం జోరుగా కర్ణాటక, తమిళనాడు, హైదరాబాద్‌కు ఓడల్లోనూ, గూడ్స్ రైళ్ళలోనూ తరలిస్తున్నారు. రేషన్ మాఫియాతో ప్రభుత్వ ఖజానాకు ఏటా వేల కోట్ల నష్టం వాటిల్లుతోంది.

**ఏ ప్రాంతం నుంచి అయినా గమ్యస్థానం కాకినాడకే...** ఉమ్మడి చిత్తూరు జిల్లా నుంచి శ్రీకాకుళం వరకు సేకరించేది వేర్వేరు ప్రాంతాల్లో అయినా, అధిక శాతం అక్రమ రవాణా వాహనాల గమ్యస్థానం మాత్రం ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలోని కొన్ని మిల్లులే. ఒకటీ అరా కృష్ణపట్నం వెళ్తున్నాయని సమాచారం. మిల్లుల నుంచి ఒప్పందం ప్రకారం సత్యం బాలాజీ సంస్థకు సరఫరా చేస్తున్నారు. ప్రస్తుతం అలా చేరిన టన్నుల కొద్ది రా రైస్ కె.పి.డబ్ల్యూ. గోదాముల్లో ఉన్నట్లు అత్యంత విశ్వసనీయ సమాచారం. అయితే అ అక్రమ రవాణా మూడు వ్యాన్లు... ఆరు లారీల్లా సాగిపోతోంది. పేరుకు కిలో రూపాయికి ఇస్తున్న బియ్యాన్ని అక్రమంగా కొని తరలించడంతోపాటు... తూకంలో తరుగు రూపంలో భారీగా గోదాముల నుంచి మాయం చేస్తున్నారు. కొన్ని చోట్ల పేదలకు నెలల తరబడి పంపిణీ కూడా జరగడం లేదని తెలుస్తోంది. ఆ బియ్యం ఎటు పోతోందనేది ప్రశ్నార్ధకంగా మారింది.

**బియ్యం మాఫియా దందా ఇలా...**

ప్రజాపంపిణీ వ్యవస్థకు బియ్యాన్ని సరఫరా చేసే సప్లయిర్లు నేరుగా ఎక్స్‌పోర్టర్స్‌తో సంబంధాలు పెట్టుకొని ఈ దందా కొనసాగిస్తున్నట్లు తెలుస్తోంది. రేషన్ షాపుల నుంచి... ఎం.డి.యు. ల నుంచి కొద్ది కొద్దిగా సేకరించిన బియ్యాన్ని లారీల్లో రైస్ మిల్లులకు తరలిస్తున్నరు. అక్కడ బియ్యం సంచులను మార్చి అనువైన బ్రాండ్స్‌తో కొత్తగా ప్యాకింగ్ చేసి లారీల్లో పోర్టులోని కె.పి.డబ్ల్యూ. గోదాముకు తరలిస్తున్నారు. అయితే ఇక్కడకు చేరిన లారీలకు వే బిల్లులు, అధికారపూర్వకంగా ఉండాల్సిన పత్రాలు ఏ వివరాలు ఉండవని చెబుతున్నారు. ఈ ప్రక్రియ అంతా ప్రభుత్వ సంబంధిత శాఖల కనుసన్నల్లోనే బేరం కుదిరించి జరుగుతోందని సమాచారం.

పోర్టుకు చేరిన అనంతరం అక్కడ జరగాల్సిన తంతు పోర్టు సిబ్బంది చూసుకుంటారని, షిప్‌మెంట్ జరిగే సమయంలో మాత్రమే సంబంధిత వే బిల్లులు, క్వాలిటీ, ఎన్ని రోజులు నిల్వ ఉంచారన్న అంశాలపై కస్టమ్స్ అధికారులు పరిశీలిస్తారట. ప్రస్తుతం విదేశాలకు రా బియ్యం ఎగుమతులు నిషేదం ఉండటంతో భవిష్యత్ దృష్ట్యా నిలువ చేస్తున్నట్లు చెబుతున్నారు. అయితే ఇటీవల కొత్తగా అధికారులు రావడంతో వారికి నెలనెలా అందాల్సిన మామూళ్ళు ఆగడంతో కొన్ని రోజులుగా జల్లెడ పట్టినట్లు చెబుతున్నారు. కె.పి.డబ్ల్యూ. గోదాములు పరిశీలిస్తే అతి పెద్ద రాకెట్ దందా దొరికే ఆస్కారం వుంది.

## సంక్రాంతి పండగకు ప్రత్యేక రైళ్లు




**సామర్లకోట, మేజర్ న్యూస్ :** సంక్రాంతి పండుగ సందర్భంగా దక్షిణ మధ్య రైల్వే 20 ప్రత్యేక రైళ్లను నడపనుంది. సామర్లకోట రైల్వే స్టేషన్ మేనేజర్ రమేష్ అంది న్చిన వివరాల ప్రకారం పండగ సమేలి సొంత ఊళ్లకు వెళ్లే వారి కోసం పలు మార్గాల్లో ప్రత్యేక రైళ్లను రైల్వే శాఖ ఏర్పాటు చేసిందన్నారు. కాచిగూడ-కాకినాడ టౌన్, హైదరాబాద్-తిరుపతి మార్గాల్లో ఈ రైళ్లు నడవనున్నాయన్నారు. డిసెంబర్ 28 నుంచి జనవరి 26వ తేదీ వరకు వివిధ తేదీల్లో ఈ రైళ్లు రాకపోకలు సాగుతాయన్నారు. ఈ ప్రత్యేక రైళ్లన్నింటిలోనూ మొదటి ఏసీ, రెండవ ఏసీ, మూడవ ఏసీ లతోపాటు స్లీపర్, జనరల్ బోగీలు ఉంటాయన్నారు. ఈ సదుపాయాలను ప్రయాణీకులు వినియోగించు కావాలని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

## సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగుల సమ్మె ఉధృతం

- మానవహారం నిర్వహించి నిరసన



**కాకినాడ, మేజర్ న్యూస్ :** రాష్ట్రవ్యాప్తంగా సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగులు చేస్తున్న సమ్మె కాకినాడలో ధర్నా చౌక్ వద్ద మూడవ రోజుకి చేరుకుంది. ఇంద్రపాలెం అంబేద్కర్ విగ్రహం వద్ద మానవహారం నిర్వహించి రాష్ట్ర ప్రభుత్వానికి నిరసన తెలియజేశారు. ప్రతిపక్షహోదాలో పాదయాత్ర సందర్భంగా జగన్ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులు అందర్నీ రెగ్యులర్ చేస్తానన్న హామీని అమలు చేయాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని, 4 నెలల పెండింగ్ వేతనాలు తక్షణం చెల్లించాలని, పీఎఫ్, ఈ.ఎస్.ఐ అమలుచేయాలని నినాదాలు చేశారు. మానవహారం సందర్భంగా పోలీసులు నిరోధించే ప్రయత్నం చేయగా పోలీసులు, ఉద్యోగులు మధ్య ఉద్రిక్త వాతావరణం ఏర్పడింది. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి చెక్కల రాజ్ కుమార్ కలుగజేసుకొని శాంతియుతంగా సమ్మె పోరాటాన్ని నిర్వహిస్తున్న ఉద్యోగులను రెచ్చగొట్టేందుకు ప్రయత్నించవద్దని పోలీసులకు హితవుపలికారు. రాష్ట్ర ప్రభుత్వంతో న్యాయమైన డిమాండ్ల సాధన కోసం రాజ్యాంగం ప్రకారం పోరాడుతున్న సర్వశిక్ష అభియాన్ ఉద్యోగుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం నిరంకుశ వైఖరిని విడనాడాలని, తక్షణం ఉద్యోగుల డిమాండ్లను పరిష్కరించాలని లేనిపక్షంలో సిఐటియు అనుబంధ సంఘాలను, అఖిలపక్ష కార్మిక సంఘాలను కలిపి సమ్మె ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈరోజు సమ్మెసిబిరానికి ఏపీ అంగన్వాడీ రాష్ట్ర అధ్యక్షురాలు జి.బేబిరాణి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎరుబండి చంద్రవతి, యూటీఫ్ నగర నాయకులు రమణ, ధర్మరాజు, మహేష్, రవి శ్రీనివాస్, ఎం.ఈ.ఓ సంఘం నాయకులు పి.కృష్ణవేణి, ఎన్.గణేష్ బాబు, కె.వెంకటేశ్వరరావు, ఐ.ఎఫ్.టి.యు రాష్ట్ర ఉపాధ్యక్షులు జల్లూరి వెంకటేశ్వరులు మాట్లాడి మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్వశిక్ష కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ జేఏసీ నాయకులు ఎం.చంటిబాబు, ఏ.లోవరాజు, నారాయణ, గంగాధర్, నాగమణి, సుబ్రమణ్యం, తారక్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రామానుజన్ జయంతి వేడుకలు



**పి.గన్నవరం, మేజర్ న్యూస్ :** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ముంజవరపు కొట్టులో శుక్రవారం రామానుజన్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. విద్యార్థులు, ఉపాధ్యాయులు ఏర్పాటు చేసిన గణిత ఎక్సిబిషన్ ను పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవికుమార్ ప్రారంభిచారు. విద్యార్థినీ , విద్యార్థులు ఎంతో ఆసక్తిగా వీక్షించారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు రవికుమార్ రామానుజన్ పటానికి పూల మాల వేసి, రామానుజన్ సేవలను కొనియాడారు. తదుపరి , పాఠశాల గణితోపాధ్యాయులు యెస్.కృపానందం మరియు పి.కృష్ణ ప్రసాద్ రామానుజన్ జీవిత విషయాలను అందరికీ వివరించారు. అనంతరం గణితానికి సంబంధించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు విద్యార్థులు ప్రదర్శించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు టి.శేషగిరి, బి.సత్యం తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## జనవిజ్ఞాన వేదిక - చెకుముకి పోటీలలో మెరిసిన ప్రతిభ విద్యార్థులు



**సామర్లకోట, మేజర్ న్యూస్ :** జనవిజ్ఞాన వేదిక -సామర్లకోట వారి ఆధ్వర్యంలో స్థానిక బచ్చు ఫౌండేషన్ మున్సిపల్ హైస్కూల్‌లో నిర్వహించిన మండలస్థాయి చెకుముకి సైన్స్ సంబరాల పోటీలలో ఇంగ్లీషు మీడియం పాఠశాలల విభాగంలో - జూనియర్ మరియు సీనియర్ విద్యార్థుల గ్రూపులలో సామర్లకోట ప్రతిభ పాఠశాల విద్యార్థులు ప్రథమస్థాయిలో విజేతలుగా నిలిచి, జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక కాబడ్డారు. విజేతలకు సామర్లకోట మండల విద్యా శాఖాధికారులు వై. శివరామ కృష్ణయ్య మరియు పి.పుల్లయ్య గార్ల చేతులమీదుగా బహుమతులు, ప్రశంసాపత్రాలు, మెమెంటోలు అందచేశారు. విజేతలుగా నిలిచిన విద్యార్థులను, వారికి తర్ఫీదునిచ్చిన సైన్స్ ఉపాధ్యాయులను పాఠశాల కరెస్పాండెంట్ ఎస్. వి.వి.జి. ప్రకాష్ , డైరెక్టర్ సుధారాణి ప్రకాష్, ప్రిన్సిపాల్ టి.సునీత, వైస్ ప్రిన్సిపాల్ పి.గౌరీదేవి మరియు ఉపాధ్యాయ బృందము ప్రత్యేకంగా అభినందించారు.

## పోటీ ప్రపంచంలో విద్యార్థులు రాణించాలి

- హౌసింగ్ చైర్మన్ దొరబాబు



**సామర్లకోట, మేజర్ న్యూస్ :** పోటీ ప్రపంచంలో విద్యార్థులు రాణించాలని,ప్రభుత్వ పాటశాలలో ఇంగ్లీష్ మీడియం ప్రవేశ పెట్టడమే కాకుండా సుమారు రూ.32 వేల విలువగల ట్యాబ్ లను విద్యార్థులకి అందజేస్తూ ముఖ్యమంత్రి జగన్ విద్యకు అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరిగిందని రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ దవులూరి దొరబాబు పేర్కొన్నారు. శుక్రవారం సామర్లకోట మండల పరిధి 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్ లను అందజేసే కార్యక్రమాన్ని సామర్లకోట జిల్లా పరిషత్ పాటశాల ఆవరణలో ప్రధానోపాధ్యాయురాలు శుక్రవారం యు.మీనా మాధురి అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అధితిగా హౌసింగ్ చైర్మన్ దొరబాబు హాజరై ప్రసంగించారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో, ఎయిడెడ్ పాఠశాలల్లో 8వ తరగతి చదువుతున్న 4,34,185 మంది విద్యార్థులకు రూ. 620 కోట్ల వ్యయంతో బైజూస్ ప్రీలోడెడ్ కంటెంట్ తో కూడిన ట్యాబ్ లు ఏపీ ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. విద్యార్థులు మారుతున్న కాలానికి అనుగుణంగా మనం వాటిని అందిపుచ్చుకుని రెట్టింపు అప్డేట్ అవుతూ రాణించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గంగిరెడ్డి అరుణ, వైస్ చైర్మన్ వూబా జాన్ మోజేస్,ఎం.ఈ.ఓ లు వై.శివరామకృష్ణయ్యా,పి. పుల్లయ్య, కౌన్సిలర్లు పాలికి కుసుమ చంటిబాబు,పిట్టా సత్యనారాయణ,జట్ల మోహన్,మఠ్రి శేషారావు, సేపేని సురేష్,సల్లూరి కళ్యాణ్,మానవ హక్కుల సంఘం అధ్యక్షులు నూతలపాటి అప్పలకొండ,విశ్రాంత ప్రధానోపాధ్యాయులు ఐ.ఈ.జీవన్ కుమార్,తదితర పాటశాల ఉపాద్యాయులు,విద్యార్థులు,విద్యార్థుల తల్లదండ్రులు పాల్గొన్నారు.

## రాక్ సిరమిక్స్ ఆధ్వర్యంలో 2 రోజులు రక్తదాన శిబిరం



**సామర్లకోట, మేజర్ న్యూస్ :** రాక్ సిరమిక్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్‌లో 2 రోజులు రక్తదాన శిబిరం శుక్రవారం ఏర్పాటు చేయబడింది. ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ అసోసియేషన్‌తో నిర్వహించబడింది. దీనిని కల్లోల్ కుమార్ ఘోష్ అసిస్టెంట్ వైస్ ప్రెసిడెంట్ సేల్స్ ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఇతర ఉన్నతాధికారులు, హెడ్ హెచ్ ఆర్ అండ్ అడ్మిన్ టి నీరజ్ కుమార్, జనరల్ మేనేజర్ సప్లై చైన్ మానెజ్మెంట్ రాజిందర్ సింగ్ మాన్, టైల్స్ హెడ్ వినోద పైక వాసుదేవ, శానిటరీ వేర్ హెడ్ పి శివ రాఘవ రావు, ఈ హెచ్ ఎస్ మేనేజర్ బాలాజీ, పబ్లిక్ రిలేషన్స్ మేనేజర్ వి జి ఎస్ కుమార్, ఇతర కంపెనీ అధికారులు మరియు కార్మికులు పాల్గొన్నారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ వై డి రామారావు, డాక్టర్ పరాశర్, డాక్టర్ దుర్గారాజు మరియు వారి బృందాలతో హాజరయ్యారు. రక్తదాన శిబిరంలో సుమారు మూడు వందలకు పైగా ఉద్యోగులు పాల్గొన్నారు.

## పోటీ ప్రపంచంలో విద్యార్థులు రాణించాలి - హౌసింగ్ చైర్మన్ దవులూరి



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** పోటీ ప్రపంచంలో విద్యార్థులు రాణించాలని, ప్రభుత్వ పాఠశాలలో ఇంగ్లీషు మీడియం ప్రవశేపెట్టడమే కాకుండా సుమారు రూ.32వేల విలువ గల ట్యాబ్‌లను విద్యార్థులకు అందజేస్తూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి విద్యకు అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరిగిందని, రాష్ట్ర హౌసింగ్ కార్పోరేషన్ ఛైర్మన్ మరియు పెద్దాపురం నియోజకవర్గ వైసిపి ఇన్‌చార్జి దవులూరి దొరబాబు పేర్కొన్నారు. శుక్రవారం పెద్దాపురం మండలం, ఆర్.బి.కొత్తూరు గ్రామంలో హైస్కూల్ నందు సర్పంచ్ అడ్డాల మరియమ్మ అధ్యక్షతన ఎంఇఓలు ప్రభాకర శర్మ, చౌదరిల ఆధ్వర్యంలో 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్‌ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా దొరబాబు పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలో, ఎయిడెడ్ పాఠశాలల్లో 8వ తరగతి చదువుతున్న 4లక్షల 34వేల 185 మంది విద్యార్థులకు రూ.620 కోట్ల వ్యయంతో బైజూస్ ప్రీలోడెడ్ కంటెంట్‌తో కూడిన ట్యాబ్‌లను ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేయడం జరిగిందన్నారు. విద్యార్థులు మారుతున్న కాలానికి అనుగుణంగా అవకాశాలు అందిపుచ్చుకుని అప్‌డేట్ అవుతూ రాణించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి గవరసాన సూరిబాబు, ఎంపిపి పెంకే సత్యవతి, వైస్ ఎంపిపి మిరియాల రాజా, ప్రధానొపాధ్యాయులు నిత్యానందం, పలువురు వైసిపి నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్దులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం దొరబాబు చేతుల మీదుగా 8వ తరగతి విద్యార్దులకు ట్యాబ్‌లు పంపిణీ చేశారు. దీనికి ముందుగా జాతీయ గణిత దినోత్సవం సందర్భంగా హెచ్‌ఎం ఆధ్వర్యంలో దొరబాబు శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు.

## రామానుజన్ 136వ జయంతి




**దేవరపల్లి, మేజర్‌న్యూస్ :** భారతీయ గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ 136వ జయంతిని పురస్కరించుకొని జాతీయ గణిత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జంగారెడ్డిగూడెం భాష్యం స్కూల్ ప్రిన్సిపల్ జనపనేని సూర్యనారాయణ మాట్లాడుతూ విద్యార్థులందరూ శ్రీనివాస రామానుజన్‌ను ఆదర్శంగా తీసుకొని గణితం పట్ల ఆసక్తిని పెంపొందించుకోవాలని అన్నారు. పదకొండు సంవత్సరాల వయసులోనే రామానుజన్ ఆధునాతన త్రికోణమితిపై యస్. ఎల్. లోని రాసిన పుస్తకాన్ని అర్థం చేసుకొని కొత్త సిద్ధాంతాలను ప్రతిపాదించాడని వివరించారు. కేంబ్రిడ్జ్ యూనివర్సిటీలో పరిశోధనలు చేసి ఫెలో ఆఫ్ ది ట్రినిటీ కాలెజ్ గౌరవం పొందిన తొలి భారతీయుడిగా ప్రసిద్ధి చెందారన్నారు. 1729 అనేది రెండు సంఖ్యల ఘనాల మొత్తంగా రెండువిధాలుగా రాసే సంఖ్య అని చెప్పిన కారణంగా 1729 రామానుజన్ నంబర్ అంటారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి దేవరపల్లి భాష్యం స్కూల్ ప్రిన్సిపాల్ పి. పేరయ్య నాయుడు, చాంప్స్ ప్రిన్సిపల్ షేక్ షబానా, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## అగ్నిప్రమాద బాధితులకు ఇండియన్ రెడ్ క్రాస్ చేయూత




**పి.గన్నవరం, మేజర్ న్యూస్ :** పి.గన్నవరం మండలం నరేంద్రపురం గ్రామం పోలంపేట వద్ద ఇటీవల జరిగిన అగ్ని ప్రమాదంలో సర్వస్వం కోల్పోయిన బాధితులకు ఇండియన్ రెడ్ క్రాస్ సంస్థ చేయూతను అందించింది. ఈ మేరకు రెడ్ క్రాస్ సొసైటీ సభ్యుల ఆధ్వర్యంలో సమకూర్చిన వంట సామగ్రిని, కిరాణా సామాగ్రి, నిత్యవసర సరుకులను ఎస్పై హరికోటి శాస్త్రి అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బీర వెంకమాంబ బాపూజీ, ఎంపీటీసీ కొక్కిరి లక్ష్మీ, వీఆర్వో రమేష్, రెడ్ క్రాస్ సభ్యులు బాలరాజు, కోరుకొండ జాన్, ఫీల్డ్ కోఆర్డినేట రత్న ప్రసాద్ మరియు గ్రామ పెద్దలు నేలపూడి ఆనందరావు,కేదాసి సత్యనారాయణ,వరిగేటి రత్నం, విత్తనాల ఆదినారాయణ,కట్టా శ్రీను కొక్కిరి ప్రసన్న రెమ్యే పంచాయితి సబ్యులు పాల్గొన్నారు.

## పౌష్టికాహారాన్ని పంపిణి చేసిన 'కంటే'



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్:** పెద్దాపురం మండలం, వడ్లమూరులో అంగన్‌వాడీ కేంద్రాలలో 20మంది లబ్దిదారులకు టిహెచ్ఆర్ కిట్లును రాష్ట్ర వైసిపి ఎగ్జిక్యూటివ్ మెంబర్ కంటే వీర్రాఘవరావు చేతుల మీదుగా పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్.జగన్మోహన్‌రెడ్డి గర్భిణీలు, బాలింతలు ఆరోగ్యంగా ఉండాలని, టిహెచ్ఆర్ కిట్లను అందజేయడం జరుగుతుందని, దానిలో భాగంగా గ్రామంలోని లబ్దిదారులకు టిహెచ్ఆర్ కిట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ చల్లా రామాంజనేయులు, మహిళా పోలీస్ వెంకటలక్ష్మి, లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో వెనక్కి నెట్టారు

**– మాజీ ఎమ్మెల్యే వంతల రాజేశ్వరి**

**రంపచోడవరం మేజర్ న్యూస్ :** రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో వెనక్కి నెట్టిన వైకాపా ప్రభుత్వానికి వచ్చే ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని రంపచోడవరం మాజీ ఎమ్మెల్యే వంతల రాజేశ్వరి అన్నారు. పోలేపల్లిలో యువగళం-నవశకం బహిరంగ సభకు తరలివచ్చిన జన సునామి చూసి రాష్ట్ర ముఖ్యమంత్రికి, మంత్రులకు మైండ్ బ్లాక్ అయిందన్నారు. పరిణితి చెందిన రాజకీయ నాయకుడిగా లోకేష్ బాబు ఎదిగారని మాజీ ఎమ్మెల్యే వంతల పేర్కొన్నారు. రాష్ట్ర బంగారు భవిష్యత్తును కాంక్షిస్తూ తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర ముగింపు సందర్భంగా విజయనగరం జిల్లా పోలేపల్లిలో నిర్వహించిన నవశకం బహిరంగ సభ జనసునామీని సృష్టించిందని రంపచోడవరం నియోజవర్గం టిడిపి ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్యే వంతల రాజేశ్వరి పేర్కొన్నారు. అధికార పార్టీ ఎన్ని అడ్డంకులు సృష్టించినా, ఆర్టీసీ బస్సులు ఇవ్వకుండా అడ్డుకున్నా వాహనాలను అడ్డుకున్నా రాష్ట్రంలో ఉన్న ప్రజలందరూ ఏది దొరికితే అది ఎక్కి రాష్ట్రం నలుమూలల నుంచి టిడిపి, జనసేన నాయకులు, కార్యకర్తలు లక్షలాదిగా తరలిరావడంతో సభా ప్రాంగణం అశేష జనవాహినితో కిక్కిరిసిపోయిందని చెప్పారు. కుప్పం నుండి విశాఖపట్నం వరకు పాదయాత్ర చేసి ప్రజల సమస్యలు తెలుసుకుని



ముగింపు సభలో ప్రసంగించిన తీరు చూస్తుంటే లోకేష్‌బాబు ఒక పరిణితి చెందిన రాజకీయ నాయకుడిగా మారారన్నారు. నవశకం ముగింపు సభకు వచ్చిన జనాన్ని చూసి ముఖ్యమంత్రికి, మంత్రులకు మైండ్ బ్లాక్ అయి ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారన్నారు. జగన్మోహన్ రెడ్డి నాలుగు సంవత్సరాలు 8 నెలల కాలంలో రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో వెనక్కు నెట్టారని అన్నారు. టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు విజనరీతో సంపద సృష్టించి రాబోయే టిడిపి పరిపాలనలో సూపర్ సిక్స్ పథకాలను, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ప్రజారంజక పథకాలను అందిస్తారన్నారు. చంద్రబాబు, పవన్ కళ్యాణ్, బాలకృష్ణ, యువ నేత నారా లోకేష్ వంటి మహామహులు ఈ సభకు హాజరు కావడంతో చరిత్రలో ఇంతకుముందు జరగని రీతిలో యువగళం-నవశకం బహిరంగ సభ పూర్తిస్థాయిలో విజయవంతం అయిందన్నారు. టిడిపి, జనసేన అధినేతలు సూచించిన విధంగా ఇరు పార్టీల ఉమ్మడి మేనిఫెస్టో విషయాలపై చర్చించి, ఉమ్మడి ప్రణాళికతో ముందుకు వెళ్తామని చెప్పారు. రానున్న ఎన్నికల్లో వైసిపి పతనమే లక్ష్యంగా ఇరు పార్టీలు ఉమ్మడి నిర్ణయాలు అమలు చేయడం జరుగుతుందన్నారు. ముఖ్యమంత్రిపై వ్యతిరేకత ఉంటే ఎమ్మెల్యేలను మారుస్తున్నారని, వై నాట్ 175 అంటూ మేకపోతు గంభీర్యం ప్రదర్శించిన జగన్ రెడ్డికి ఓటమి భయం పట్టుకుందని, రేపు రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ జనసేన పార్టీ ఉమ్మడిగా 165 సీట్లు సాధిస్తాయని వంతల రాజేశ్వరి తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు కారం సురేష్ బాబు, ప్రధాన కార్యదర్శి పెంటపాటి అనంత మోహన్, ఎంపీటీసీ కూరా రమణమ్మ, గ్రామ కమిటీ అధ్యక్షులు దిండి జనార్ధన్, యువత అధ్యక్షులు సిద్ధ వెంకన్న దొర, యూనిట్ ఇంచార్జ్ కుంజం బాపన్న దొర, బీసీ సెల్ అధ్యక్షులు బొడ్డేటి వీరబాబు, యూనిట్ ఇంచార్జ్ మడకం పండు దొర, సీనియర్ నాయకులు దారా వెంకన్న, కోండ్రు చక్రపాణి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గణిత దినోత్సవం

**– హెచ్ఎం చిచ్చుడి బాబురావు**



**వి.ఆర్.పురం, మేజర్ న్యూస్ :** ఘనంగా శ్రీ రామానుజం అయ్యాం, జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని జడ్పీ. హెచ్.పాఠశాలలో జాతీయ గణిత దినోత్సవం పురస్కరించుకుని గణిత శాస్త్రం పై అవగాహనా కార్యక్రమం వివిధ రకాల పోటీలు నిర్వహించామని జడ్పీ. హెచ్.పాఠశాల హెచ్.ఎం.చిచ్చుడి బాబురావు,తెలిపారు. శుక్రవారం పాఠశాల ఆవరణలో వ్యాసరచన, క్విజ్, రంగోలి, టి.ఎల్.ఎం.మెటీరియల్ వర్కింగ్ మోడల్స్,డ్రాయింగ్,తదితర పోటీలు నిర్వహించామని,వివరించారు. పోటీలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గణిత ఉపాధ్యాయులు కారం రాముని,విద్యార్థులు సన్మానించారు. ఉపాధ్యాయులు వెంకటలక్ష్మి, సీత,భారతీ, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సరిపల్లి జన్మదిన వేడుకలు



**రౌతులపూడి, మేజర్ న్యూస్ :** రౌతులపూడి మండల కేంద్రంలోని స్థానికమార్కెట్ అంబేద్కర్ విగ్రహం వద్ద వైఎస్ఆర్సీపీ యువ నాయకులు సరిపల్లి వెంకటేష్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.కులాలకు మతాలకు అతీతంగా పలు సేవా కార్యక్రమాలు ఆయన నిర్వహించారు.అంబేద్కర్ సిద్ధాంతాలను ప్రజలకు తీసుకెళ్ళడం ధ్యేయంగా పని చేస్తుంటారు.అనతి కాలంలోనే చిన్న వయసులో ప్రజాభిమానం సంపాదించుకున్నారు. అనేక ప్రాంతాల నుండి స్నేహితులు,అభిమానులు బంధువులు తరలివచ్చారు.ఎవరికి వారు స్వతంత్రంగా జన్మదిన శుభాకాంక్షలు పలుకుతూ అభిమానులు నాయకులు అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు.మార్కెట్ సెంటర్ లో ఉన్నా అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అరిపించారు. స్థానిక పోలీస్ స్టేషన్ ఎస్ ఐ అబ్దుల్ నబి, వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వాసిరెడ్డి భాస్కరరావు,వాసిరెడ్డి జమిల్ అంబేద్కర్ యూత్ అభిమానుల మధ్య కేక్ కటింగ్ చేసారు.అనంతరం ప్రజా వైద్యశాల గవర్నమెంట్ హాస్పిటల్ ఉన్నా రోగులకు, గర్భిణీ స్త్రీలకు రొట్టెలు,పళ్ళు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సత్యప్రకాష్, రాజు,సుర్ల సత్తిబాబు,సుర్ల శ్రీను,జగదీష్, నవీన్,అడపా సత్తిబాబు పాల్గొన్నారు.

## ఆశావర్కర్ రమాదేవి కుటుంబానికి ఆర్థికసాయం



**దేవరపల్లి, మేజర్ న్యూస్ :** మండలంలోని కృష్ణం పాలెం గ్రామానికి చెందిన ఆశా వర్కర్ శిలబోయిన రమాదేవి అకాల మరణానికి చింతిస్తూ, తెలుగుదేశం పార్టీ గోపాలపురం నియోజకవర్గ ఇన్చార్జి మద్దిపాటి వెంకటరాజు రమాదేవి కుటుంబానికి 25 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఆండ్రు అనిల్ తెలుగుదేశం పార్టీ నాయకులు గన్ని కష్ణ ,పెన్మత్స సుబ్బరాజు మరియు తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మంత్రి వ్యాఖ్యలకు నిరసనగా అంగన్‌వాడీలు రాస్తారోకో



**పెద్దాపురం, మేజర్ న్యూస్ :** ఎపి అంగన్‌వాడీ వర్కర్స్ & హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో జరుగుతున్న నిరవధిక సమ్మె 11వ రోజు పెద్దాపురం మున్సిపల్ కార్యాలయం వద్ద కొనసాగింది. స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ఉషశ్రీ చరణ్ వాఖ్యలకు నిరసనగా శుక్రవారం పెద్దాపురంలోని స్థానిక పాత బస్టాండ్ సెంటర్‌లో రాస్తారోకో నిర్వహించారు. దీనికి ముందుగా అంగన్‌వాడీలు స్థానిక మున్సిపల్ సెంటర్ నుండి ప్రదర్శనగా బయలుదేరి మెయిన్‌రోడ్, వినాయకుని గుడి సెంటర్, వేములవారి సెంటర్, రాజుగారి వీధి మీదుగా పాత బస్టాండ్ చేరుకుని రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు జి.బేబీరాణి పాల్గొని మాట్లాడుతూ సిఎం జగన్మోహన్‌రెడ్డి ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు తుంగలోకి తొక్కారని, వెంటనే అంగన్‌వాడీల న్యాయమైన కొర్కెలను తీర్చాలని ఆమె డిమాండ్ చేశారు. 11 రోజులుగా సమ్మె చేస్తున్నా ప్రభుత్వానికి ఏమి పట్టనట్లు ఉందని, వెంటనే అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలని లేని పక్షంలో సమ్మెను మరింత ఉధృతం చేస్తామని ఆమె హెచ్చరించారు. ఈ కార్యక్రమానికి సిఐటియు నాయ కులు సిరపురపు శ్రీనివాస్, చింతల సత్యనారాయణ, వడ్డి సత్యనారాయణ, దారపురెడ్డి కృష్ణ, డి.క్రాంతికుమార్‌లు, సిపిఐ కాకినాడ కార్యదర్శి డి.నారాయణ, రాష్ట్ర కమిటి సభ్యులు డి.నాగవిష్ణులు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ యూనియన్ నాయకులు దాడి బేబి, పేపకాయల వీర విజయలక్ష్మి, ఐతి ప్రియ రంజని, రెడ్డి సీతారత్నం, అమల, నాగమణి, ఫాతిమా, ఎస్తేర్ రాణి, నాగరత్నం, కాలె దేవి, పద్మ, వరలక్ష్మి, జె.కుమారి, సావిత్రి, స్నేహలత, సావిత్రితో పాటు అంగన్‌వాడీ వర్కర్లు, ఆయాలు పాల్గొన్నారు.

## ముక్కోటికి ముస్తాబైన ఆలయాలు

**– ఉత్తర ద్వారం ద్వారా దర్శనం ఇవ్వనున్న స్వామివారు**



**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** ముక్కోటి ఏకాదశి పర్వదినం సందర్భంగా కోనసీమ తిరుపతిగా ప్రసిద్ధి చెందిన వాడపల్లి వెంకటేశ్వరస్వామి ప్రసిద్ద పుణ్యక్షేత్రం ర్యాలీ జగన్మోహిని కేశవస్వామి ఆలయాలను సర్వాంగ సుందరంగా అలంకరించారు. శనివారం ముక్కోటి ఏకాదశి కావడంతో ఆలయానికి వేలాది మంది భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున వారికి తగ్గ ఏర్పాటు చేశారు. వచ్చిన భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఆలయ చైర్మన్ రమేష్ రాజు, ఈవోలు ముదునూరి సత్యనారాయణ రాజు, కృష్ణ చైతన్య, కమిటీ సభ్యులు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు.

## జాతీయ క్రీడాకారిణికి నగదు బహుమతి



**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** మండలంలోని మెర్లపాలెం జిల్లా పరిషత్ హైస్కూల్‌లో ఎనిమిదవ తరగతి చదువుతున్న చింతల అనూష జాతీయ స్థాయి నెట్‌బాల్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సిహెచ్ శ్రీహరి తెలిపారు. ఇటీవల విజయవాడలో జరిగిన ఎస్‌జిఎఫ్ఐ రాష్ట్రస్థాయి పోటీల్లో అనూష ప్రతిభ కనపరచి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యిందన్నారు. జనవరి 3 నుంచి 8 వ తేదీ వరకు న్యూఢిల్లీ లో జరిగే జాతీయ పోటీల్లో ఆమె పాల్గొంటుందన్నారు. ఈ సందర్భంగా అనూషను గ్రామస్థులు అభినందించారు. శుక్రవారం హైస్కూల్‌లో జరిగిన అభినందన కార్యక్రమంలో ఆమెకు గ్రామ సర్పంచ్ మెర్ల రాము రూ.2 వేలు నగదు ప్రోత్సాహం అందించారు. కార్యక్రమంలో వ్యాయామోపాధ్యాయుడు శ్రీకాకులపు శ్రీకాంత్ పాల్గొన్నారు.

## రేపటి తరం భవిష్యత్ కోసం వికసిత్ భారత్ సంకల్పయాత్ర

**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** రేపటి తరం భవిష్యత్ కోసం వికసిత్ భారత్ సంకల్ప యాత్ర 2047ను భారత ప్రభుత్వం రూపొందించిందని, సర్పంచ్ పెంకే శ్రీను, మండల పంచాయతీ విస్తరణ, గ్రామీణాభివృద్ధి అధికారి కె.రాజశేఖర్‌లు తెలిపారు. శుక్రవారం పెద్దాపురం మండలం, దివిలి గ్రామంలో పంచాయతీ కార్యాలయం వద్ద వికసిత్ భారత్



సంకల్ప యాత్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బెజెపి నాయకులు ఎలిమిరెడ్డి మాలకొండయ్య, విత్తనాల వెంకట్రావు, ఇఓ & పిఆర్‌డి కె.రాజశేఖర్ లు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ పథకాలను అర్హులైనప్పటికి ఇప్పటివరకు ప్రయోజనం పొందని పేదలను గుర్తించి వార్కి అందించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని వారు తెలిపారు. అలాగే భారతదేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు ప్రతీ ఒక్కరూ చొరవ తీసుకునేందుకు గ్రామస్థాయిలో కూడా ప్రజలను చైతన్యపరిచే ఉద్దేశంతో వికసిత్ భారత్ యాత్ర కార్యక్రమమని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ విజ్జపురెడ్డి రమేష్, ఎంపిటిసి జి.వీరభద్రరావు, డా. శ్రావణి, స్కూల్ ప్రదానొపాధ్యాయురాలు శ్రీవల్లి, వెటర్నరి డాక్టర్ మస్తాన్ బీ, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ చంద్రకళ, సెక్రటరీ బి.వీరబ్రహ్మం వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు. దీనిలో భాగంగా మండలంలోని చినబ్రహ్మదేవం గ్రామంలో వికసిత్ భారత సంకల్ప యాత్ర కార్యక్రమం సర్పంచ్ కంచుమర్తి శ్రీను ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, ఇఓ & పిఆర్‌డి కె.రాజశేఖర్, వెటర్నరి వైద్యులు రాకేష్, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ రమణమ్మ, పంచాయతీ సెక్రటరీ తులిసి దొరబాబు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జెఎన్టీయుకెలో ఘనంగా ఐఎస్‌టి వార్షికోత్సవ వేడుకలు









**కాకినాడ, మేజర్ న్యూస్ :** జెఎన్‌టియుకె ప్రాంగణంలో శుక్రవారం సాయంత్రం అలూమ్ని ఆడిటోరియం నందు జెఎన్‌టియుకె ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ & టెక్నాలజీ (ఐఎస్‌టి) వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా ఉపకులపతి ప్రొ.జివిఆర్.ప్రసాదరాజు విచ్చేయగా విశిష్ట అతిథిగా సంకురాత్రి ఫౌండేషన్ ఛైర్మన్ పద్మశ్రీ డా.సంకురాత్రి చంద్రశేఖర్ పాల్గొన్నారు. గౌరవ అతిథులుగా రెక్టార్ ప్రొ.కెవి.రమణ, రిజిస్ట్రార్ ప్రొ.ఎల్.సుమలత, ఫార్మశీ కోర్సుల స్పెషల్ ఆఫీసర్ ప్రొ.జివిఎస్ఆర్.దీక్షితులు వేదికనలంకరించారు. ఐఎస్‌టి డైరెక్టర్ ప్రొ.ఏ.గోపాలకృష్ణ కార్యక్రమానికి అధ్యక్షత వహించగా అతిథులు జ్యోతిప్రజ్వలన గావించారు.

ఈ సందర్భంగా ఉపకులపతి ప్రొ.జివిఆర్.ప్రసాదరాజు మాట్లాడుతూ ఆధునిక జీవితంలోని సామాజిక మరియు సాంకేతిక మార్పులను అధిగమించినపుడే విద్యార్థులు సునాయాసంగా ఉన్నత స్థాయికి చేరుకోవచ్చునన్నారు. ముఖ్యంగా విద్యార్థి దశ నుండే చదువుతోపాటు సమాజ సేవ పట్ల కూడా ఆసక్తి కనబర్చాలన్నారు. కుటుంబ సభ్యులు దూరమైనా మనోధైర్యంతో సంకురాత్రి ఫౌండేషన్‌ను ప్రారంభించి సమాజానికి సేవ చేస్తున్న గొప్ప మానవతావాది పద్మశ్రీ డా.సంకురాత్రి చంద్రశేఖర్ అని పేర్కొన్నారు.పద్మశ్రీ డా.సంకురాత్రి చంద్రశేఖర్ మాట్లాడుతూ సమాజంలో డబ్బు లేకపోయినా సేవ చేయవచ్చునని విద్యార్థులకు సూచించారు. మనం చేసే పనిలో అవరోధాలు ఎదురైనా వాటిని ఎదుర్కొని ముందుకు వెళ్లితే విజయం దానంతట అదే వస్తుందన్నారు. ప్రతీ మనిషిలో ఏదో ఒక ప్రతిభ దాగి ఉంటుందని, ఆ ప్రతిభకు కృషి తోడైతే సాధించలేనిది ఏదీ లేదన్నారు. అనుకున్న లక్ష్యాలను నెరవేర్చుకొనేందుకు క్రమశిక్షణ ఎంతో అవసరమన్నారు. అనంతరం విద్యార్థులు అడిగిన పలు ప్రశ్నలకు పద్మశ్రీ డా.సంకురాత్రి చంద్రశేఖర్ సమాధానాలు ఇచ్చారు. ఈ నేపథ్యంలో విద్యార్థులకు నిర్వహించిన పలు క్రీడా పోటీలలో విజేతలుగా నిలిచిన వారికి అతిథులు సర్టిఫికెట్‌లను అందజేసి ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్‌లు, స్పెషల్ ఆఫీసర్‌లు, విభాగాధిపతులు, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# రాజవొమ్మంగిలో అంగన్వాడీలు రాస్తారోకో



**– ప్రభుత్వం చర్చలకు పిలిచి కనీస వేతనం అమలు చేయాలని డిమాండ్**

**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన రాజవొమ్మంగి లో అంగన్వాడీలు రాస్తారోకో నిర్వహించారు. శుక్రవారం స్థానిక ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ వద్ద ఈనెల 12 నుండి అంగన్వాడీలు తమ సమస్యలు పరిష్కరించాలంటూ విధులను బహిష్కరించి రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ ఎదురుగా జాతీయ రహదారిపై 20 నిమిషాల పాటు మానవహారం గా ఏర్పడి రాస్తారోకో నిర్వహించగా ఇరువైపుల వాహనాలు నిలిపివేశారు. ట్రాఫిక్ ఆగిపోయింది. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.కార్మిక సంఘ గీతాలకు అంగన్వాడీలు రహదారిపై లయబద్ధంగా నృత్యాలు చేశారు. అంగన్వాడీలు చేస్తున్న ఉద్యమానికి గ్రామస్తులు సంఘీభావం తెలిపారు.ఈ సందర్భంగా అంగన్వాడి నాయకురలు కె వెంకటలక్ష్మి, సిహెచ్ కుమారి,సిఐటియు జిల్లా నాయకులు పి రామరాజు, టి శ్రీను లు మాట్లాడుతూ, పాదయాత్రలో 2019 ఎన్నికల సమయంలో ప్రస్తుత సీఎం జగన్ ఇచ్చిన హామీలు నెరవేర్చమని, తెలంగాణలో కన్నా అదనంగా వెయ్యి రూపాయల ఇస్తామని ఆరోజు ఇచ్చినహామీలు నెరవేర్చమంటే ఈరోజు అంగన్వాడీలు సమ్మెలో ఉండగా దౌర్జన్యంగా అంగనవాడి కేంద్రాల తాళాలు పగలు కొట్టడం అన్యాయమన్నారు.చర్చలకు పిలిచి కనీస వేతనం అమలు చేయాలని,తెలంగాణ కంటే అదనంగా వెయ్యి రూపాయలు ఇచ్చి రాష్ట్ర ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ నిలబెట్టుకోవాలన్నారు.పలువురు అంగన్వాడి నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోతే సమ్మెను ఉధృతం చేస్తామని హెచ్చరించారు.,ఈ కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ నాయకులు ఎల్ సత్యవతి నూక రత్నం కె లక్ష్మి, చిన్నమ్మలు, రమణి, రమణ, రత్నం, రాజేశ్వరి, మంగ, రాధ, పెద్ద సంఖ్యలో అంగన్వాడీలు వున్నారు.

## మండల పరిషత్ బడ్జెట్ సవరణ సమావేశంలో

## ఇరిగేషన్ వ్యవసాయ శాఖ అధికారులపై రైతుల ఆగ్రహం



గొల్లప్రోలు, మేజర్‌న్యూస్ : మండల కేంద్రమైన గొల్లప్రోలు పట్టణ శివారు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు అరిగెల అచ్చాయమ్మా రామన్న దొర అధ్యక్షతన శుక్రవారం నిర్వహించిన మండల బడ్జెట్ సవరణ సమావేశంలో గొల్లప్రోలు మండలం మల్లవరం గ్రామ సర్పంచ్ఎంపీటీసీలుఅరిగెల మల్లి బాబు పలువురు రైతులు అధికారులు తీరుపై మండిపడ్డారు లోతట్టు ప్రాంతమైన గొల్లప్రోలు మండలం చేబ్రోలు నుండి మల్లవరం వెళ్లే రోడ్డు మార్గంలో పెద్దింటమ్మా గుడి వద్ద ఇటీవల వరదలకు మల్లవరం కెనాల్ గట్టు వరద ప్రవాహానికి కొట్టుకుపోయి అక్కడ 100 మీటర్ల గండి ఏర్పడటంతో సముద్రానికి చేరుకోవలసిన వరద నీరు మల్లవరం కెనాల్ గట్టు గండి ద్వారా వరద నీరు రైతుల పంట పొలాలను ముంచేత్తడంతో అన్నదాతలకు అపార పంట నష్టం ఏర్పడటంతో హుటాహుటిన అధికార యంత్రాంగం ప్రజా ప్రతినిధులు జిల్లా కలెక్టర్ కృతికశుక్ల నీట మునిగిన పంట పొలాలను వరద ఉద్రతకు ఏర్పడిన మల్లవరం కెనాల్ కాలువగట్టుగండి పరిశీలించిన అధికార యంత్రాంగం హుటా హుట్ న మల్లవరం కెనాల్ కాలువ గట్టు గండి పూడ్చివేయాలని కాకినాడ జిల్లా కలెక్టర్ కృతిక శుక్ల పిఠాపురం శాసనసభ్యులు పెండెం దొరబాబు కాకినాడ పార్లమెంటు సభ్యురాలు వంగా గీతా విశ్వనాథం రైతుల సౌకర్యార్థం యుద్ధ ప్రాతిపదికన గండి మరమతు పనులు పూర్తి చేయాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశిస్తే అధికారులు పట్టించుకోకపోవడంతో పలు గ్రామాల రైతులు ఒక అడుగు ముందుకువేసిఏపీమల్లవరం గ్రామ సర్పంచ్ అరిగెలమల్లి బాబు ఆధ్వర్యంలో 92 ట్రక్కుల గ్రావెల్ తో గండీని పూడ్చి పలు గ్రామాల రైతుల పంట పొలాలకు2వ.

ఒరి పంట సాగుకు అవకాశం కల్పించిన రైతులకు గొల్లప్రోలు మండలం ఇరిగేషన్ అధికారులు గండి పూడ్చిన రైతులను పట్టించుకోకపోవడంతో ప్రభుత్వ అధికారులు చేయవలసిన గండి పూడ్చి వేత పనిని రైతులు చేసినందుకు ప్రభుత్వం నుండి రావలసిన నిధులను రైతులకి అందకపోవడంతో గొల్లప్రోలు మండల ప్రజా పరిషత్తు నందు నిర్వహిస్తున్న మండల పరిషత్ బడ్జెట్ సమావేశంలో రైతులు పక్షాన మల్లవరం సర్పంచ్ అరిగెల మల్లి బాబు అధికారుల తీరుపై నిరసన వ్యక్తం చేశారు. అలాగే వ్యవసాయ శాఖ అధికారుల నిర్లక్ష్యంపై దుర్గాడ వన్నెపూడి తాటిపర్తి చందుర్తి ఎంపీటీసీలు సర్పంచులు సమావేశంలో ఆందోళన వ్యక్తపరిచారు గొల్లప్రోలు మండలం దుర్గాడ గ్రామంలో ఇటీవల కురిసిన వర్షాలకు ఈదురుగాలులకు అరటి పత్తి మిర్చి ఉల్లి వాణిజ్య పంటల కు పెద్ద ఎత్తున నష్టం వాటిల్లితే సంబంధిత శాఖా పరమైన అధికారులు నష్టపోయిన రైతులకు పంట నష్టపరిహారం సక్రమంగా నమోదు చేయటం లేదని మండల బడ్జెట్ సమావేశంలో వ్యవసాయ శాఖ అధికారిని నిలదీశారు. దీనిపై స్పందించిన గొల్లప్రోలు జడ్పిటిసి ఉలవ కాయల నాగ లో వరాజు పిఠాపురం మార్కెట్ కమిటీ చైర్మన్ మొగలి బాబ్జి మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు అరిగెల అచ్చమాంబ రామన్న దొరలు సమావేశం ద్వారా సంబంధిత అధికారులు పంటలు నష్టపోయిన రైతులకు నష్టపరిహారం ప్రతిపాదనలు ప్రభుత్వానికి అందివ్వాలని సమావేశం ద్వారా అధికారులను సూచించారు.

# వ్యక్తి అదృశ్యంపై కేసు నమోదు



**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** మండలంలోని బొబ్బర్లంక గ్రామానికి చెందిన దేవర సూర్యనారాయణ (62) ఈనెల 17న ఇంటి వద్ద నుండి బయలుదేరి టీ తాగి వస్తానని చెప్పి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. దీంతో భార్య కాంతమ్మ, బంధువుల ఇళ్ల వద్ద, స్నేహితుల ఇంటి వద్ద వెతికి, కనిపించకుండా పోయేసరికి శుక్రవారం ఫిర్యాదు ఇవ్వగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై బి.వై.కిరణ్ కుమార్ తెలిపారు

# వికసిత్ భారత్ సంకల్ప ప్రచార యాత్ర

**చింతూరు, మేజర్ న్యూస్ :** చింతూరు మండలం లోని గూడూరు ,కొత్తపల్లి గ్రామపంచాయతీలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమం జరిగింది. ప్రధాని మోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా ప్రజలకు అందిస్తున్న పలు పథకాలను వివరించడం జరిగింది. ఈ సందర్భంగా మండల బిజెపి అధ్యక్షులు డివిఎస్ రమణారెడ్డి (చిట్టిబాబు) మాట్లాడుతూ వికసిత్ భారత సంకల్ప యాత్ర ప్రధానోద్దేశం భారత ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న పథకాలను వివరించటం కోసమే నని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి, గూడూరు గ్రామపంచాయతీ సెక్రటరీ, ఏపిఎం నాయుడు, నీలి రాజు, వైద్య సిబ్బంది, వీర్రాజు, రాజారావు, సుబ్బయ్య, ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.



# ఎల్పీజీ గ్యాస్ కనెక్షన్, సిలిండర్లపై అదనపు సొమ్ము వసూలు చేసే వారిపై కఠిన చర్యలు - జేసీ ఇలక్కియ



**కాకినాడ, మేజర్ న్యూస్ :** ఎల్పీజీ గ్యాస్ కనెక్షన్, సిలిండర్‌పై అదనంగా సొమ్ము వసూలు చేసే ఏజెన్సీలపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ అన్నారు. ఎల్పీజీ గ్యాస్ ఏజెన్సీలు..గ్యాస్ కనెక్షన్, సిలిండర్ల డెలివరీలో లబ్ధిదారుల నుంచి అదనపు సొమ్ము వసులు చేస్తున్నారనే ఫిర్యాదుల నేపథ్యంలో శుక్రవారం కలెక్టరేట్‌లో జేసీ ఇలక్కియ..పౌరసరఫరాలశాఖ అధికారులతో కలిసి జిల్లాలోని వివిధ ఎల్పీజీ గ్యాస్ ఏజెన్సీ డిస్ట్రిబ్యూటర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జేసీ ఇలక్కియ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి ఉజ్వల యోజన(పీఎంయువై) కింద నిరుపేద కుటుంబాల మహిళలకు ఉచితంగా గ్యాస్ కనెక్షన్‌తోపాటు సిలిండర్, స్టవ్, రెగ్యులేటర్ అందిస్తుందన్నారు. అదేవిధంగా సంవత్సరానికి 12 సిలిండర్లు రాయితీపై రూ.300లకు అందిస్తుందని ఆమె తెలిపారు. కాకినాడ జిల్లాలో పీఎంయువై కింద ఇప్పటివరకు సుమారుగా 32 వేల మంది మహిళలకు ఉచితంగా గ్యాస్ కనెక్షన్ ఇవ్వడం జరిగిందన్నారు. పీఎంయువై గ్యాస్ కనెక్షన్ అందజేసే గ్యాస్ ఏజెన్సీలు.. లబ్ధిదారుల నుంచి ఎటువంటి అదనపు సొమ్ము వసూలు చేయడానికి వీలులేదన్నారు. ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా లబ్ధిదారుల నుంచి అదనపు సొమ్ము వసూలు చేసే ఏజెన్సీలపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు ఏజెన్సీల లైసెన్స్ రద్దు చేయడం జరుగుతుందని జేసీ ఇలక్కియ స్పష్టం చేశారు. ప్రాముఖ్యంగా ఇంటింటికి గ్యాస్ సిలిండర్లు పంపిణీ చేసే డెలివరీ బాయ్స్‌పై ఎల్పీజీ గ్యాస్ ఏజెన్సీల ప్రతినిధులు ప్రత్యేక దృష్టి పెట్టాలని జేసీ ఆదేశించారు. ఎల్పీజీ గ్యాస్ ఏజెన్సీలు తమ గోదాము నుంచి ప్రతిరోజు పంపిణీ చేసే గ్యాస్ సిలిండర్లు వివరాలు ఎప్పటికప్పుడు రిజిస్టర్‌లో సక్రమంగా నమోదు చేయాలన్నారు. పీఎంయువై కనెక్షన్ ఇచ్చిన మహిళల అందరితోను తప్పనిసరిగా ఈ-కేవైసీ ప్రక్రియ పూర్తి చేయించాలన్నారు. ఇందుకు గ్యాస్ ఏజెన్సీల డెలివరీ బాయ్స్‌కి సహకరించాలని జాయింట్ కలెక్టర్ ఇలక్కియ ఎల్పీజీ గ్యాస్ ఏజెన్సీల ప్రతినిధులకు సూచించారు. సమావేశంలో జిల్లా పౌరసరఫరాల అధికారి యం.వి. ప్రసాద్, కాకినాడ జిల్లా ఎల్పీజీ గ్యాస్ ఏజెన్సీల అసోసియేషన్ ప్రెసిడెంట్ కె.సాయిప్రసాద్, శ్రీ ఏజెన్సీ కాకినాడ ఎల్ కస్తూరి, గాయత్రీ ఏజెన్సీ పెద్దాపురం వైఎస్వీ.రమణ, వెంకటరమణ గ్యాస్ ఏజెన్సీ ఎ.నరసింహ, అరుణాచల శ్రీనివాస గ్యాస్ ఏజెన్సీ కరప బి.ద్రౌపది దేవి, ఇతర ఎల్పీజీ గ్యాస్ ఏజెన్సీ ప్రతినిధులు, పౌరసరఫరాలశాఖ సిబ్బంది విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆదిత్య డిగ్రీ కళాశాలలో గణిత శాస్త్ర దినోత్సవ వేడుకలు

**- పోటీ పరీక్షలలో కీలకం గణిత శాస్త్రమే**

**- సిహెచ్ సి ఎస్ వివి రమణమూర్తి**



**కాకినాడ, మేజర్ న్యూస్ :** ఆదిత్య డిగ్రీ కళాశాల గణిత శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో గణితశాస్త్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించినట్లు ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి ఈ వి ఎల్ నాయుడు తెలిపారు.

ఆదిత్య డిగ్రీ కళాశాలలో గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ 136వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రిటైర్డ్ గణిత అధ్యాపకులు సిహెచ్ సి యస్ వి వి రమణమూర్తి, సభాధ్యక్షులు డాక్టర్ నాయుడు శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నమస్కరించారు.

జ్యోతి ప్రజ్వలన మరియు ప్రార్ధన గీతం తో ప్రారంభమైన ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన నాయుడు మాట్లాడుతూ ఆర్యభట్ట, రామానుజన్ వంటి ప్రముఖులు గణిత శాస్త్ర చరిత్రలో ఎప్పటికీ నిలిచి ఉంటారని అన్నారు. విద్యార్థి యువత గణిత శాస్త్ర పరిశోధకులుగా, నూతన ఆవిష్కరణల దిశగా పయనించాలని అన్నారు. ముఖ్యఅతిథి రమణమూర్తి మాట్లాడుతూ గణితశాస్త్రం పై పట్టు సాధించి నట్లయితే ప్రస్తుత పోటీ పరీక్షలలో సులభంగా విజయం సాధించగలరని అన్నారు. గణితశాస్త్రంలో అధ్యయనం చేయడం వలన అవకాశాలు ఎక్కువగా ఉంటాయని విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన, వక్తృత్వం, పోస్టర్ ప్రజెంటేషన్, ఆర్టికల్ రైటింగ్ పోటీలలో విజేతలకు ముఖ్య అతిథులు చేతుల మీదుగా ప్రశంసా పత్రాలను మరియు జ్ఞాపికలను అందించారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన గణిత శాస్త్ర విభాగాన్ని ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, డిగ్రీ కళాశాలల సెక్రటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణా రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సత్యనారాయణ, క్యాంపస్ ఇన్చార్జి మూర్తి, గణిత శాస్త్ర విభాగ అధిపతి యు మల్లికార్జునరావు,సంతోష్ భాష్యం, రామకృష్ణ, మురళీధర్, కె ఎస్ ఎన్ మూర్తి , రవి కిరణ్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## నేరాలు అదుపుకు చర్యలు సామర్లకోట సిఐ



**సామర్లకోట, మేజర్‌న్యూస్ :** పోలీసు సిబ్బంది తక్కువ, పోలీస్ స్టేషన్ పరిధి ఎక్కువ అయినందున నేరాలను, చోరీలను నిరోధించేందుకు ప్రజలు తమ ఇళ్లవద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం ద్వారా పోలీసులకు సహకరించాలని సామర్లకోట స్టేషన్ అధికారి, సిఐ సురేష్ అన్నారు. సామర్లకోట అయోధ్య రామపురంలో ఇటీవలకాలంలో జరుగుతున్న వరుస చోరీలు నేపథ్యంలో వాటి నిరోధానికి ప్రజల సహకారం కోరుతూ గురువారం రాత్రి ప్రజలకు అవగాహన సదస్సును నిర్వహించారు. దీనిలో సిఐ మాట్లాడుతూ స్టేషన్ పరిధిలో అవసరమైన సిబ్బంది లేనందున పట్టణంలో నేరాల అదుపునకు గానూ ప్రజలు, వ్యాపారులు సహకరించాలన్నారు. గృహాలవద్ద, వ్యాపార కేంద్రాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకుంటే చోరీలకు చాలా వరకు అరికట్టవచ్చు నన్నారు. ఇప్పటికే కొందరు సీసీ కెమెరాల ఏర్పాటు చేసుకునేందుకు ముందుకు రావడం అభినంద నీయమన్నారు. రాత్రి సమయాల్లో, ఇంటికి తాళాలు వేసి బయటకు వెళ్ళే సమయంలోను ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు.ప్రక్కవారికి గానీ, పోలీసులకు గానీ సమాచారం అందిస్తే ఆస్తులు భద్రంగా ఉండే అవకాశం ఉంటుందన్నారు. ఇంకా పలు చట్టాలు, భద్రతలపై ప్రజలకు ఆయన అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ నక్కా లలితాశ్రీనివాస్, నాయకులు జానకిరామయ్య, వార్డు పరిధిలోని ప్రజలు పాల్గొన్నారు.

## మరిడమ్మ అమ్మవార్కి బంగారు, వెండి పుష్పాలతో పుష్పార్చన



**పెద్దాపురం, మేజర్ న్యూస్ :** పెద్దాపురం పట్టణంలో వేంచేసియున్న శ్రీశ్రీశ్రీ మరిడమ్మ అమ్మవారి దేవస్థానం నందు శుక్రవారం ఆలయ అసిస్టెంట్ కమీషనర్ సిహెచ్.రామ్మోహనరావు ఆధ్వర్యంలో వేదపండితులు మరిడమ్మ అమ్మవారిని బంగారు పుష్పాలు, వెండి పుష్పాలతో అర్చన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వేదపండితులు ఐ.వి.ప్రసాదశర్మ, ఎన్.వి.శాస్త్రి, ఆసాదులు రాయ రామచంద్రప్రసాద్ (నాని),రాయ విజయ్ కుమార్, సిబ్బంది కె.వి.డి.ప్రసాద్, వరహాలు,క్రాంతివీర్,లోవ,శివపాల్గొన్నారు.

## జ్ఞానానిధి విద్యానికేతన్‌లో క్రిస్మస్ మరియు గణిత దినోత్సవా వేడుకలు



**సీతానగరం, మేజర్ న్యూస్ :** సీతానగరం పోలీస్ స్టేషన్ వెనుక గల జ్ఞానానిధి విద్యానికేతన్ పాఠశాలలో క్రిస్మస్ మరియు గణిత దినోత్సవా వేడుకల ఆనందల విలువలో విద్యార్థులు తెలియాడారు. విద్యార్థులు గణిత సంఖ్యలతో, గుణింతాలు మరియు సూత్రాలతో పలు సంస్కృతిక కార్యక్రమాలలో పాలొగొన్నారు.క్రిస్మస్ సందర్భంగా పలుగీతాలు, నృత్యలు, గీతాలు,నాటికలు ప్రదర్శించారు.ఈ కార్యక్రమంలో గణిత ఉపాధ్యాయులకు ప్రోత్సాహక బహుమతులు ఇచ్చిఇటువిద్యార్థులను అటు ఉపాధ్యాయులను పాఠశాల ప్రిన్సిపాల్ దాసరి మంగరాజు, కారస్పాండంట్ ప్రసన్న లక్ష్మి ప్రోత్సాహించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ స్వామినాయక్ మరియు పాస్టర్ జి.వి. రత్నంపాల్గొనితమఅమూల్యమైనసందేశాన్నివిద్యార్థులకు అందించారు.

# ఈ నెల 29న దగ్గుపాటి పురంధేశ్వరి కాకినాడ పర్యటన



**,,,బిజెపి శక్తి కేంద్ర అధ్యక్షులతో రాష్ట్ర అధ్యక్షులు దగ్గుపాటి పురంధేశ్వరి సమావేశం**

**కాకినాడ, మేజర్ న్యూస్ :** గొల్లప్రోలు పట్టణంలో పట్టణ అధ్యక్షుడు చిట్టా మధు ఆధ్వర్యంలో అసెంబ్లీ కన్వీనర్ బుర్రా కృషరాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి కొక్కిలగడ్డ గంగరాజు అధ్యక్ష వహించగా స్థానిక బిజెపి పార్టీ కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేసి, బిజెపి నాయకులు మాట్లాడుతూ పట్టణంలో ఉన్నటువంటి 18బూత్, 4 బూత్ ల అధ్యక్షులుగా ఉన్నటువంటి శక్తి కేంద్ర అధ్యక్షులను కలిసి ఈ నెల 29 తేదీన రాష్ట్ర అధ్యక్షులు దగ్గుపాటి పురంధేశ్వరి కాకినాడ పర్యటనలో భాగంగా, బిజెపి పార్టీ బలోపేతం కొరకు రానున్న ఎన్నికల సందర్భంగా ప్రతి బూత్ అధ్యక్షులు, శక్తి కేంద్రాలు అధ్యక్షులతో సమావేశం ఉంటుందని, తప్పనిసరిగా రాష్ట్ర అధ్యక్షులు పురంధేశ్వరి సమావేశంలో హాజరు అవ్వాలని కోరడం జరిగింది.

ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కురాకుల నాగేశ్వరరావు, కర్రి సత్యనారాయణ, పడాల శ్రీను, వియ్యపు రాములు, నాయుడు నాగేశ్వరరావు, మానం బాబురావు, తంగెళ్ళ బాబురావు, కోశెట్టి అడవిరాజు, అడబాల శ్రీను, విస్తారక్ రాజ్ కుమార్, బొడకుర్తి వెంకటరమణ, దర్శిపూడి వీర వెంకట సత్యనారయణ తదితర బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# ప్రజారోగ్యం, వ్యక్తిగత ఆరోగ్యం రెండింటిపైనా దృష్టి సారించండి

**- కమిషనర్ నాగనరసింహారావు**



**కాకినాడ, మేజర్ న్యూస్ :** పారిశుద్ధ్య కార్మికులు ప్రజారోగ్య పరిరక్షణతోపాటు వ్యక్తిగత ఆరోగ్యంపై కూడా శ్రద్ధ తీసుకోవాలని కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ సి.హెచ్. నాగనరసింహారావు కోరారు. పురపరిపాలనశాఖ ఆదేశాల మేరకు స్థానిక కార్పొరేషన్ కార్యాలయంలో శుక్రవారం ప్రజారోగ్య విభాగంపై సమీక్షించారు. నగరపాలక సంస్థ ఆరోగ్యాధికారి డాక్టర్ పృధ్వీచరణ్, మేనేజర్ కర్రి సత్యనారాయణ, శానిటరీ సూపర్‌వైజర్లు, ఇన్‌స్పెక్టర్లు, ఎఐటీయుసీ, సీఐటీయు, వర్కర్స్ యూనియన్ ప్రతినిధులు, నగరంలోని 14 సర్కిల్స్ నుంచి 14 మంది కార్మికులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కమిషనర్ నాగనరసింహారావు మాట్లాడుతూ కార్పొరేషన్ పరిధిలో పనిచేస్తున్న సుమారు వెయ్యి మంది పారిశుద్ధ్య కార్మికులకు సంబంధించి పీఎఫ్, ఈఎస్ఐ, సరెండర్ లీవ్ వంటి ప్రయోజనాలు, కారుణ్య నియామకాలు, ఆరోగ్య బీమా తదితర అన్ని అంశాలను పరిష్కరించేందుకు సంసిద్ధంగా ఉన్నామన్నారు. అదే సమయంలో మెరుగైన పారిశుద్ధ్య నిర్వహణ ద్వారా ప్రజారోగ్య పరిరక్షణలో పారిశుద్ధ్య కార్మికుల పాత్ర అత్యంత కీలకమని, ఈ విషయంలో ఏ మాత్రం అలసత్వం వహించకుండా మరింత సమర్థవంతంగా పనిచేయాలన్నారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు. అదే సమయంలో పారిశుద్ధ్యకార్మికులు వ్యక్తిగత ఆరోగ్యంపై కూడా దృష్టిసారించాలని కమిషనర్ సూచించారు. తరచూ వీరికి ప్రత్యేక ఆరోగ్య శిబిరాలను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈ సందర్భంగా మెరుగైన పారిశుద్ధ్యసేవల కోసం అదనంగా పుష్‌కాట్‌ల ఏర్పాటు, ఇతర అవసరాలను ఉద్యోగులు, సిబ్బంది కమిషనర్ దృష్టికి తీసుకురాగా వాటిని సమకూర్చేందుకు చర్యలు తీసుకుంటామని కమిషనర్ హామీ ఇచ్చారు. సమావేశంలో డిఈ లోవరాజు, శానిటరీ సూపర్‌వైజర్లు జిలానీ, రాంబాబు, కార్మిక ప్రతినిధులు పలివెల వీరబాబు, తోకల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుండి మనమందరం కలవాలి... చంద్రన్నకు అండగా నిలవాలి

**- బ్యానర్ ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మీ సత్యనారాయణమూర్తి దంపతులు - మీడియా సమావేశంలో వెల్లడి**



**కాకినాడ రూరల్, మేజర్ న్యూస్ :** ముక్కోటి ఏకాదశి పర్వదిన సందర్భంగా నేటి నుండి మనమందరం కలవాలి.. చంద్రన్నకు అండగా నిలవాలి.. అనే నినాదంతో తటస్థులతో మీ అనంతలక్ష్మి కార్యక్రమం పేరట నియోజకవర్గ ప్రజలను కలవడం జరుగుతుందని మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మీ సత్యనారాయణమూర్తి దంపతులు మీడియా ముఖంగా వెల్లడించారు. స్థానిక వలసపాకలో మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మీ సత్యనారాయణమూర్తి తన క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. యువగళం పాదయాత్ర విజయవంతం చేసిన టీడీపీ నాయకులు, కార్యకర్తలకు శతకోటి వందనాలు అన్నారు. అలాగే యువగళం ముగింపు సభలో నారా లోకేష్ బాబు మాట్లాడినటువంటి రెడ్ బుక్కులో మీ పేర్లు ఉన్నాయి అధికారంలోకి వచ్చాక తేలుస్తాం అని సంబోధించడం పట్ల సీఐడీ వారు విజయవాడ కోర్టులో అరెస్టు చేస్తామనడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. గతంలో రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు నాయుడు పై సాక్షాత్తు ఇప్పటి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి నడిరోడ్డుపై చంద్రబాబును ఉరితీయాలని తన పాదయాత్ర లో అనడం చూస్తే ఏది పెద్ద తప్పో ప్రజలు అర్థం చేసుకోవాలని స్పష్టం చేశారు.

మేము ఇప్పటి వరకు నియోజకవర్గంలో ఇంటింటికి మీ అనంతలక్ష్మి, మీ గ్రామానికి మీ అనంతలక్ష్మి, వస్తున్నా మీ ఆడపడుచుగా మీ ఇంటికి, బాదుడే బాదుడు, భవిష్యత్తుకు బాబు ష్యూరిటీ- భవిష్యత్తు గ్యారెంటీ అనే కార్యక్రమాలతో నియోజకవర్గంలో తిరిగి ప్రజలతో మమేకమై పార్టీ ఆదేశాల మేరకు చేశామని, మళ్ళీ మనమందరం కలవాలి.. చంద్రన్నకు అండగా నిలవాలని అనే కార్యక్రమం ద్వారా ప్రజల్లోకి వెళ్లి చంద్రబాబు ముఖ్యమంత్రిగా రావాలని కోరతామన్నారు. యువగళం ముగింపు సభలో తెలుగుదేశం జనసేన నాయకులు చంద్రబాబు, పవన్ కళ్యాణ్, బాలకృష్ణ సభకు రావడంతో లక్షలాది మంది జనం వచ్చారని ఈ ప్రభుత్వ వైఫల్యానికి ఇదే నిదర్శనం అన్నారు. మళ్లీ సీఎంగా వచ్చేది చంద్రబాబు అని జోష్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో వలస పాకల గ్రామ కమిటీ అధ్యక్షుడు ఏడుకొండలు, కాలా శ్రీను, బొజ్జ భవాని సాంబశివరావు, పలివెల గాయత్రి, మేడిశెట్టి ఏసు, గుత్తుల లక్ష్మి, పెమ్మాడి శ్రీను, పిల్లి విజయ్ గోపాల్, కోడి సీతారామయ్య, పెంకే వీరబాబు, గుబ్బల సత్తిబాబు, వీరగని వెంకటేశ్వరరావు, చల్మాజీ, పడమటి వీరబాబు, కొల్లుబోయిన అత్యుత్ తదితరులు పాల్గొన్నారు.

# పెదవేగిలో రాస్తా రోకో చేసిన అంగన్వాడిలు

పెదవేగి, మేజర్ న్యూస్: గౌవర వేతనం మాకొద్దు, కనీస వేతనమే ముద్దు అంటూ అంగన్వాడీలు తమ సమస్యల పరిష్కారం కోరుతూ అంగన్వాడీలు చేస్తున్న సమ్మె 11వ రోజు శుక్రవారం కొనసాగింది. మండల కేంద్రం పెదవేగిలో తహసీల్దారు కార్యాలయం ఎదుట రహదారిపై రాస్తారోకో చేసిన తమ నిరసన వ్యక్త చేశారు. గౌరవ వేతనం అంటూ ప్రభుత్వం మాతో వెట్టి చాకిరీ చేయిస్తోందని, కనీస వేతనం ఇచ్చి, మమ్మల్ని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని అంగన్వాడీలు డిమాండ్ చేశారు.

ఈ సందర్భంగా సీఐటీయూ నాయకులు జే. గోపి, పి.ప్రసాద్ మాట్లాడుతూ అంగన్వాడీలు 11రోజులుగా సమ్మె చేస్తున్నా ప్రభుత్వం పట్టనట్లు వ్యవహరిం చడం శోచనీయమన్నారు. న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సమ్మె చేస్తున్న అంగన్వాడీలను తిన్నది అరగక సమ్మె చేస్తున్నారని మంత్రి బొత్స సత్యనారాయణ అనడం ఆయన విజ్ఞతే వదిలేస్తున్నామని వారు పేర్కొన్నారు. జగన్ పాదయాత్ర సందర్భంగా తెలంగాణకు మించి రూ.వెయ్యి ఇస్తామని చెప్పిన మాట వాస్తవం కాదా అని వారు ప్రశ్నించారు. అంగన్వాడీలవి గొంతెమ్మ కోర్కెలు కాదని, వారి కష్టానికి తగిన ప్రతిఫలమే అడుగుతున్నారని వారు వివరించారు. అంగన్వాడీల న్యాయమైన సమస్యలను పరిష్కరించేవరకు సమ్మె ఆగదని, సమస్యలను సాధించుకునే వరకు పోరాటాన్ని కొనసాగిస్తామని సీఐటీయూ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ నాయకులు బేబిరాణి, కృష్ణవేణి, సూర్యకుమారి, భార్గవి, త్రివేణి, సుజాత, యశోద, దుర్గ, శ్రావణి. నాగమణి తదితరులు పాల్గొన్నారు.

# ఏజెన్సీ ప్రాంతంలో సకాలంలో ‘రెవెన్యూ’ సేవలు

**- నూతన సబ్ కలెక్టర్ ప్రశాంత్ కుమార్**



**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** గిరిజన ప్రాంతంలో ప్రజలకు రెవెన్యూ శాఖ ద్వారా సకాలంలో అన్ని సేవలు అందించేందుకు కృషి చేస్తామని రంపచోడవరం నూతన సబ్ కలెక్టర్ ప్రశాంత్ కుమార్ పేర్కొన్నారు. రంపచోడవరం నూతన సబ్ కలెక్టర్‌గా యస్.ప్రశాంత్ కుమార్ పదవీ బాధ్యతలు స్వీకరించారు. శుక్రవారం ఉదయం 11 గంటలకు రంపచోడవరం సబ్ కలెక్టర్ కార్యాలయంలో వేదమంత్రాలు, పురోహితుల ఆశీర్వచనలుతో నూతన సబ్ కలెక్టర్‌గా ప్రశాంత్ కుమార్ పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా నూతన సబ్ కలెక్టర్ ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ అనంతపురం జిల్లాలో కొంతకాలం అసిస్టెంట్ కలెక్టర్‌గా విధులు నిర్వహించడం జరిగిందని తెలిపారు. అనంతపురం నుండి రంపచోడవరం సబ్ కలెక్టర్‌గా రాష్ట్ర ప్రభుత్వం నియమించడం జరిగిందని ఆయన తెలిపారు.

ఏజెన్సీ ప్రాంతంలో రెవెన్యూ శాఖకు సంబంధించిన సేవలు సకాలంలో ప్రజలకు అందించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని, అదేవిధంగా రెవెన్యూ శాఖకు సంబంధించిన సమస్యలు పూర్తిస్థాయిలో పరిశీలించడం జరుగుతుందని ఆయన తెలిపారు. రంపచోడవరం డివిజన్ పరిధిలోని ఏడు మండలాలలో ప్రభుత్వ పథకాలు అర్హులైనవారికి అందించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు.

నూతన సబ్ కలెక్టర్‌ను రెవిన్యూ అసోసియేషన్ సభ్యులు యస్.కె.జిలానీ, ఇన్‌స్పెక్టర్ ఆఫ్ సర్వే కె.దేవేంద్రుడు, సబ్ కలెక్టర్ కార్యాలయం పరిపాలనాధికారి మడకం సావిత్రి, తాసిల్దార్లు యం. శ్రీనివాసరావు. సి.హెచ్. శ్రీనివాసరావు, శ్రీమన్నారాయణ, డిప్యూటీ తహసిల్దార్ బి.రాజు, శ్రీధర్, కె.సుధాకర్ బాబు, శివ, రెవెన్యూశాఖ అధికారులు, సిబ్బంది, సర్వే శాఖ అధికారులు, సిబ్బంది నూతన సబ్ కలెక్టర్ ప్రశాంత్ కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్చాలు అందజేసి స్వాగతం పలికారు.

# చిన్న తాడేపల్లి చైతన్యలో గణిత దినోత్సవ వేడుకలు

**తాడేపల్లిగూడెం,మేజర్‌న్యూస్:** డిసెంబర్ 22 శ్రీనివాస రామానుజన్ పుట్టినరోజు సందర్భంగా స్థానిక చినతాడేపల్లి శ్రీ చైతన్య పాఠశాలలో జాతీయ గణిత దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల యొక్క గణిత ఉపాధ్యాయులు విద్యార్థులందరికీ వ్యాసరచన, వక్తృత్వ, క్విజ్, గణిత ఎక్స్పో వంటి వివిధ రకాల పోటీలు నిర్వహించి ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానములలో గెలుపొందిన విద్యార్థినీ విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు దాసరి ప్రసాద్ బహుమతులు ప్రధానం చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు దాసరి ప్రసాద్ మాట్లాడుతూ గణిత శాస్త్రములో అత్యున్నత ఘనతను సాధించిన శ్రీనివాస రామానుజన్ పుట్టినరోజు వేడుకను ప్రతి సంవత్సరం డిసెంబర్ 22వ తేదీన జరుపుకోవడం చాలా గొప్పగా భావించారు. గణితాని కి విశిష్ట సేవలు అందించిన రామానుజన్ ప్రయోగాలను మెలుకువలను విద్యార్థులకు తెలియజేశారు.

గణిత ఉపాధ్యాయులు పాఠశాల డీన్ నాగార్జున విద్యార్థులకు 1729 యొక్క ప్రాముఖ్యతను తెలియజేశారు. విద్యార్థులందరూ గణితము లో చక్కటి ప్రాముఖ్యత ను సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గణిత ఉపాధ్యాయులు కిరణ్, నారాయణ, శ్రీనివాస్, వెంకట్రావు తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఏజీఎం పార్థసారథి, రీజనల్ ఇంచార్జ్ ఉదయ్ భాస్కర్, కోఆర్డినేటర్ రామారావు ఉపాధ్యాయులకు , విద్యార్థులకు గణిత దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.